PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 44 సంచిక : 275 | విజయవాడ, గురువారం 8 మే 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Thursday 8 May 2025 | Rs

చెన్నైకు ఊరట
- కోల్‌కతాపై రెండు వికెట్ల తేడాతో గెలుపు
- నైట్‌రైడర్స్ ప్లే-ఆఫ్ ఆశలు సంక్లిష్టం

8

విశాఖలో సివిల్ మాక్ డ్రిల్

3

ఆపరేషన్ సిందూర్

దూసుకుపోతున్న మిస్సైల్

- ఉగ్రవాద స్థావరాలపై క్షిపణులతో భారత్ దాడి
- తొమ్మిది స్థావరాలు ధ్వంసం...పలువురు ఉగ్రవాదుల హతం

న్యూఢిల్లీ : ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. పాకిస్తాన్‌లోనూ, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోనూ ఉన్న తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను వైమానిక క్షిపణి దాడులతో ధ్వంసం చేసింది. బుధవారం తెల్లవారుజామును 1.05 గంటలకు ప్రారంభమైన 'ఆపరేషన్ సిందూర్' కేవలం ఇరవై ఐదు నిమిషాలలోనే ముగిసింది. పాకిస్తాన్ తేరుకునే లోగానే లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థల మౌలిక సదుపాయాలు నేలమట్టమయ్యాయి. బహవల్‌పూర్‌లో జైషే మహమ్మద్‌కు చెందిన మర్కజ్ సుభాన్ అల్లా, మురిద్కేలో లష్కరే తోయిబాకు చెందిన మర్కజ్ తాయిబా, తెహ్రా కలాన్‌లో జైషే మహమ్మద్‌కే చెందిన సర్జాల్ స్థావరాలు నామరూపాలు లేకుండా పోయాయి. వీటితో పాటు సియాల్‌కోట్‌లో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన మెహమూనా జోయా, బర్నాలాలో లష్కరే తోయిబాకు చెందిన మర్కజ్ అహ్లే అదిత్‌పై కూడా దాడి జరిగింది. కోట్లీలో జైషే మహమ్మద్‌కు చెందిన మర్కజ్ అబ్బాస్, హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన

పిఒకెలో ధ్వంసమైన ఉగ్రవాదుల స్థావరం

మస్కర్ రహీల్ షామిద్, ముజఫరాబాద్‌లో లష్కరేకు చెందిన షావై నల్లా శిబిరం, జైషే మహమ్మద్‌కు చెందిన సయేద్నా బిలాల్ శిబిరం కూడా భారత దళాల వైమానిక దాడిలో ధ్వంసమయ్యాయి. ఈ దాడులలో ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలోనే హతమయ్యారని వార్తలు వచ్చాయి. 'న్యాయం జరిగింది. జైహింద్' అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సైన్యం పోస్ట్ పెట్టింది. ఎలాంటి కవ్వింపు లేకుండా భారత్ జరిపిన దాడులపై స్పందించే హక్కు తమకు ఉన్నదని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. పాక్‌లోనూ, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోనూ ఉన్న ఉగ్ర స్థావరాలపై భారత దళాలు విరుచుకు పడిన నేపథ్యంలో భారత్‌లోని కొన్ని విమా నాశ్రయాలలో విమానాల రాకపోకలకు అంతరాయం మిగతా 7లో

పాక్‌పై ఒత్తిడి కొనసాగించాలి

- కేంద్రానికి సిపిఎం సూచన

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో అమాయకుల ఊచకోతకు బాధ్యులైన వారిని అప్పగించేలా, తన భూభాగం నుండి ఎలాంటి ఉగ్రవాద శిబిరాలను నిర్వహించకుండా పాకిస్తాన్‌పై ఒత్తిడి కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వానికి సిపిఎం సూచించింది. ప్రజల ఐక్యత, దేశ సమగ్రతను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని భారత దళాలు జరిపిన ఆపరేషన్ సింధూర్‌పై సిపిఎం పొలిట్‌బ్యూరో బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోనూ, పాకిస్తాన్‌లోనూ ఉన్న ఉగ్రవాద శిబిరాలను, మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసే లక్ష్యంతో భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. సాయుధ దళాల సమాచారం ప్రకారం తొమ్మిది ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని విజయవంతంగా దాడులు జరిగాయి. నిర్దిష్ట లక్ష్యాల పైనే దాడులు చేశారు. పహల్గాం దాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఉగ్రవాదులను, వారిని నడిపించే వారిని లక్ష్యంగా చేసుకొని కేంద్రం చేపట్టే చర్యలకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ చర్యలతో పాటు భారత ప్రభుత్వం పాకిస్తాన్‌పై ఒత్తిడిని కూడా పెంచాల్సి ఉంది. పహల్గాంలో అమాయక ప్రజల ఊచకోతకు కారకులైన వారిని అప్పగించాలని, తన భూభాగం నుండి ఎలాంటి ఉగ్రవాద శిబిరాలు కార్యకలాపాలు సాగించకుండా చూడాలని పాకిస్తాన్‌పై ఒత్తిడిని కొనసాగించాలని సిపిఎం కోరింది.

రాష్ట్రపతితో ప్రధాని భేటీ

మోడీ యూరప్ పర్యటన వాయిదా
నేడు అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని భారత సైన్యం జరిపిన దాడుల గురించి రాష్ట్రపతికి వివరించారు. ఆపరేషన్ సిందూర్, సరిహద్దులో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోడీ తన యూరప్ పర్యటనను వాయిదా వేసుకున్నారు. మరోవైపు పాకిస్తాన్, నేపాల్ దేశాల పొరుగున ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు, అధికారులు హాజరయ్యారు. పాకిస్తాన్‌లో కానీ, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో కానీ పౌరులు, వారి ఆస్తులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరపలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలకు వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం గురువారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తోంది.

కాగా, మరోవైపు సెలవులో ఉన్న సిబ్బందిని వెంటనే వెనక్కి పిలిపించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్ని పారా మిలటరీ దళాల అధిపతులకు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. అలాగే, జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో అమిత్‌షా నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షించారు. సరిహద్దు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు.

అమాయకులను హత్య చేసిన వారినే హతమార్చాం : రాజ్‌నాథ్ సింగ్

ఆపరేషన్ సిందూర్ గురించి కేంద్ర రక్షణ శాఖ మంత్రి మాట్లాడుతూ కేవలం మన అమాయక ప్రజలను హత్య చేసినవారినే హతమార్చామని అన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌కు గట్టి జవాబిచ్చామని పేర్కొన్నారు. రాత్రికిరాత్రి మన సైనికులు చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌కు చెందిన ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.

రాష్ట్రపతితో సమావేశమైన ప్రధానమంత్రి

జనాభా కోసం ప్రత్యేక పాలసీ

- పహల్గాం దాడికి 'సిందూర్' సరైన సమాధానం
- సమీక్షలో ముఖ్యమంత్రి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో జనాభా పెరుగుదలే లక్ష్యంగా ప్రత్యేక పాలసీని రూపొందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. ప్రణాళిక శాఖ అధికారులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే అనేక కార్యక్రమాలను తీసుకువస్తున్నామని, తాజాగా మహిళా ఉద్యోగినులకు ప్రసూతి సెలవుల అంశంలోనూ ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇద్దరుకన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్నా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులుగా నిర్ణయించామని, అలాగే జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు గుర్తించడంతోపాటు అడ్డంకులను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే కూడా నిర్వహించాలని భావిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. వీటి ఆధారంగానే పాలసీని కూడా తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పి-4 అమలుపై కూడా చంద్రబాబు సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రధానంగా పి-4 అమలులో భాగంగా బంగారు కుటుంబాలను గుర్తించడం, వారికి అందించాల్సిన సాయం వంటి అంశాల ప్రగతిని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 15,315 బంగారు కుటుంబాలను 1,118 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని ఈ సందర్భంగా అధికారులు సింకు వివరించారు. ఈ విధానాన్ని వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి అధ్యక్షతన 25 మందితో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అనుసంధానంగా కార్యనిర్వాహక కమిటీ, ఎంపవర్డ్ బృందాలను ఏర్పాటుచేసి, మొత్తంగా పి-4 ఫౌండేషన్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు తనతోపాటు అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందివరకు అందరికీ కెపాసిటీ బిల్డింగ్‌పై శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దీనివల్ల మెరుగైన ఫలితాలు మిగతా 7లో

కర్రెగుట్టలపై మరోసారి రక్తపుటేర్లు

- 22 మంది మావోయిస్టులను కాల్చి చంపిన భద్రతా బలగాలు
- మరో ఎన్‌కౌంటర్‌లో అల్లూరి ఏజెన్సీలో ముగ్గురు మృతి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో, సీలేరు (అల్లూరి జిల్లా)

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలపై మరోసారి రక్తపుటేర్లు పారాయి. భద్రతా బలగాలు 22 మంది మావోయిస్టులను కాల్చి చంపాయి. మంగళవారం అర్ధరాత్రి కర్రెగుట్టలపై విడతల వారీగా భద్రతా దళాలు మావోయిస్టులే లక్ష్యంగా కాల్పులు జరిపాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఈ ప్రాంతంలో డిఆర్‌జి కోబ్రా బలగాలు, సిఆర్‌పిఎఫ్ బలగాలు, ఎస్‌టిఎఫ్ సైనికులు పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. కర్రెగుట్టలోని దట్టమైన కొండలను అన్ని వైపుల నుండి చుట్టుముట్టాయి. సైనికులు ఇప్పటికే రెండు కొండలను స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టులను గుర్తించి కాల్పులకు

తెగబడ్డాయి. దీంతో, 22 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి వివరాలు తెలియాల్సి ఉంది. భారీ సంఖ్యలో మావోయిస్టుల మృతి విషయాన్ని బస్తర్ ఐజి సుందర్ రాజ్ ధ్రువీకరించారు. త్వరలో మూడవ చివరి కొండను కూడా స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ ఆపరేషన్ పూర్తిగా విజయవంతమవుతుందని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరం మండలం శేషరాయి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో జికె వీధి మండలం దుప్పిలివాడ పంచాయతీ కొమ్ములవాడ గ్రామానికి చెందిన కాకూరు పండన్న అలియాస్ జగన్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డిసిఎం కేడర్ కలిగిన రమేష్, మరొక మావోయిస్టు ఉన్నారు. వారి వద్ద మూడు ఎకె 47 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై పోలీసులు ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఈ ఘటన సమయంలో 16 మంది మావోయిస్టులు ఉన్నట్లు, వారిలో 13 మంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు సమాచారం. పోలీసులు కూంబింగ్ ముమ్మరం చేశారు. పండన్నపై వందకుపైగా కేసులు, రూ.20 లక్షలు రివార్డు ఉన్నట్లు సమాచారం.

రోడ్డు సెస్సూ ఖజానాకే

- ఆర్థికశాఖ కీలక నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రోడ్ల అభివృద్ధి కోసం గతం నుంచి వసూలు చేస్తున్న సెస్సును ఇకపై నేరుగా ఖజానాకు జమ చేయాలని ఆర్థికశాఖ ఆదేశించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటివరకు ఎపి రహదారుల అభివృద్ధి సంస్థ వసూలు చేస్తున్న ఈ మొత్తాన్ని ప్రధానగా బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి తీసుకున్న రుణం చెల్లింపుకోసం వినియోగించేవారు. మిగిలిన మొత్తాన్ని రోడ్ల అభివృద్ధి పనులకోసం రహదారుల అభివృద్ధి సంస్థ ఖర్చు చేసేది. అయితే, బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి తీసుకున్న రుణం మొత్తాన్ని ఇటీవలే పూర్తిగా చెల్లించేశారు. దీంతో ఇక నుండి సెస్ వసూళ్లను ప్రభుత్వ ఖజనాకు బదిలీ చేయాలని నిర్ణయించారు. రహదారుల అభివృద్ధి సంస్థ ద్వారానే వసూళ్లు జరిగినప్పటికీ ఇకనుండి ఆ మొత్తాన్నా రాష్ట్ర ఖజానాకు జమ చేయనున్నారు.

కుదింపే లక్ష్యమా?

- విశాఖ ఉక్కుపై కేంద్రం రేషనలైజేషన్ కత్తి
- 9,510 మంది సరిపోతారన్న కేంద్ర మంత్రి
- ప్రస్తుతం విధుల్లో 13,460 మంది సిబ్బంది

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న విశాఖ ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందా? విశాఖ ఉక్కును ప్రైవేటీకరించి తీరాలన్న కేంద్ర ప్రభుత్వ సంకల్పానికి కార్మికులు ఏళ్లతరబడి నిరంతరాయంగా సాగిస్తున్న పోరాటం అడ్డంకిగా మారిన విషయం తెలిసిందే. కార్మికులను చీల్చడానికి, నయానా, భయానా లొంగదీసుకోవడానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో తాజాగా సిబ్బంది సంఖ్యను గణనీయంగా కుదించడానికి కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ఇటీవల పార్లమెంటులో ఇచ్చిన జవాబుకూడా ఈ భయాలను మరింత తీవ్రం చేసేదిగా ఉండటం గమనార్హం. గత నెలలో జరిగిన పార్లమెంటు సమావేశంలో విక్రమ్‌జిత్ సింగ్ అనే రాజ్యసభ సభ్యుడు అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ మేరకు పలు విషయాలను మంత్రి శ్రీనివాస్ వర్మ ప్రస్తావించారు. పబ్లిక్ రంగ సంస్థల్లో సిబ్బంది వివరాలు, ఖాళీల భర్తీకి సంబంధించి అడిగిన ప్రశ్నకు ఇచ్చిన జవాబులో వివిధ సంస్థల్లోని స్థితి గతులను మంత్రి పేర్కొన్నారు. అయితే, ఒక్క విశాఖ ఉక్కు విషయంలోనే రేషనలైజేషన్‌ను ప్రస్తావించిన కేంద్ర మంత్రి ప్లాంటు నిర్వహణకు 9,510 మంది సరిపోతారని చెప్పారు. ప్రస్తుతం 13,460 మంది విధులు నిర్వహిస్తున్నారని కూడా ఆ సమాధానంలోనే ఆయన తెలిపారు. దీంతో సిబ్బంది సంఖ్యను కుదించడానికి కేంద్రం ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న ఆందోళనలు నెలకొన్నాయి.

మంత్రి ఏం చెప్పారు...?

విశాఖ ఉక్కుకు మంజూరైన సిబ్బంది, ప్రస్తుతం ఉన్న సిబ్బంది, జరిగిన రిక్రూట్‌మెంట్ల వివరాలను టేబుల్ రూపంలో అందచేశారు. ఆ టేబుల్ కిందనే విశాఖ ఉక్కు పరిశ్రమలో రేషనలైజేషన్ కోసం ఒక అధ్యయనాన్ని నిర్వహించినట్లు, ఆ అధ్యయనంలో 7.3 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తికి 9,510 మంది కార్మికులు (ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్)లు సరిపోతారని తేలినట్లు పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్‌లు 2,561 మంది, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు 6,949 మంది సరిపోతారని కూడా ఆయన వివరించారు. మంత్రి ఇచ్చిన లెక్కల ప్రకారమే ప్రస్తుతం జనరల్ విభాగంలో 2,338 మంది, ఇతరుల్లో 2028 మంది ఎగ్జిక్యూటివ్స్ విధులు నిర్వహిస్తున్నారు. నాన్ ఎగ్జిక్యూటివ్స్ జనరల్ విభాగంలో 4,997 మంది, ఇతరుల్లో 4077 మంది ఉన్నారు. మంత్రి ఇచ్చిన సమాధానం ప్రకారం రెండు విభాగాల్లోనూ కోత పడనుంది. మంత్రి ఇచ్చిన సమాధానం ప్రకారమే ఈ ఏడాది 19,795 మంది సిబ్బంది విశాఖ ఉక్కుకు మంజూరయ్యారు. దీంతో పోల్చుకుంటే వేల సంఖ్యలో పోస్టులు ఖాళీఉన్నట్లు ఎవరికైనా ఇట్టే అర్ధమవుతుంది. అయితే, ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్యను మంత్రి తన సమాధానంలో సున్నాగా చూపించారు. దీంతో ఈ ఏడాది పోస్టుల భర్తీ ఉండదని తేలిపోయింది. దాంతో పాటు రేషన్‌లైజేషన్‌ను ప్రస్తావించడంతో ఉన్న సిబ్బందిలోనూ కోత పెట్టనున్నారన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

మంజూరైన సిబ్బంది

ఎగ్జిక్యూటివ్‌లు	:	6,318
నాన్ ఎగ్జిక్యూటివ్‌లు	:	13,477
మొత్తం	:	**19,795**

ప్రస్తుతం ఉన్న సిబ్బంది

ఎగ్జిక్యూటివ్‌లు	:	4,306
నాన్ ఎగ్జిక్యూటివ్‌లు	:	9,094
మొత్తం	:	**13,460**

సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్

పదవీకాలం ఏడాది పొడిగింపు

న్యూఢిల్లీ : కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని ఏడాది పొడిగిస్తూ కేంద్రం నిర్ణయించింది. 2024 మే 25న రెండేళ్ల కాలానికి సూద్ సిబిఐ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సభ్యులుగా వున్న సెలక్షన్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సెలక్షన్ కమిటీ సిఫార్సుల మేరకు కేబినెట్ అప్పాయింట్‌మెంట్స్ కమిటీ (ఎసిసి) సూద్ పదవీ కాలాన్ని ఏడాది పాటు పొడిగించేందుకు ఆమోద ముద్ర వేసింది. 1986 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి అయిన సూద్ కర్ణాటక కేడర్‌కు చెందినవారు. కర్ణాటక డిజిపిగా చేస్తూ సిబిఐ డైరెక్టర్‌గా వచ్చారు. 22 ఏళ్ల వయస్సులో ఐపిఎస్‌లో చేరిన సూద్ ఐఐటి ఢిల్లీలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు

- మంత్రి డోలా
- గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టెన్త్, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడం ఇదే ప్రథమమన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాల కొరకు రూ.143 కోట్లు ఖర్చు చేశామన్నారు. నీట్‌కు ఉచిత శిక్షణా కేంద్రాల సంఖ్యను ఈ ఏడాది నుంచి 10కి పెంచుతున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ.. ప్రతిభకు పట్టంకట్టే విధంగా మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 315 మంది పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మొదటి బహుమతి రూ.20 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు నగదు పురస్కారాలు అందజేశారు. ఉత్తమ సేవలందించిన సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన 36 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులను మంత్రులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్, ఎపి ఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లావణ్యవేణి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి జి.గౌతమి, డైరెక్టర్ ఎస్.భార్గవి, విద్యార్థులు, అధ్యాపకులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌధ వద్ద ఉద్రిక్తత

- భారాలకు, వ్యతిరేకంగా సిపిఎం ధర్నా
- అదాని స్మార్ట్ మీటర్ల ఫ్లెక్సీలకు దగ్ధం చేసేందుకు యత్నం
- అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేయొద్దని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలోని విద్యుత్ సౌధ వద్ద చేపట్టిన ధర్నా పోలీసుల వైఖరితో ఉద్రిక్తతకు దారితీసింది. అదాని సెకీ, యాక్సిస్ ఒప్పందాలతోపాటు ప్రజలపై భారాలు మోపే అన్ని అవినీతి విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ అదాని స్మార్ట్ మీటర్ ఫ్లెక్సీలను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. బలవంతంగా ఫ్లెక్సీలు లాక్కున్నారు. దీంతో పార్టీ నేతలు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. కార్యకర్తలను అరెస్టు చేయటానికి పోలీసులు ప్రయత్నించగా ప్రతిఘటించారు. ఈ సమయంలో పెద్దఎత్తున తోపులాట జరిగింది. అయినా, కార్యకర్తలు పట్టువిడకుండా ఆందోళన కొనసాగించారు. పోలీసుల చర్యలతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. గత కొన్ని రోజులుగా విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన నగరంలో విస్తతంగా సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. ఈ నేపథ్యంలో సంతకాలు చేసిన పత్రాలతో విద్యుత్ సౌధ వద్దకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని పెద్దఎత్తున చేసిన నినాదాలతో విద్యుత్ సౌధ హోరెత్తింది. ఈ కార్యక్రయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ మైనింగ్ మాఫియాను మించి విద్యుత్ మాఫియా తయారైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల విషయంలో ప్రజలకు నమ్మకద్రోహం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని, రూ.14,485 కోట్ల భారం వారి నెత్తిన మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని ప్రస్తుతం మంత్రిగా ఉన్న లోకేష్ పిలుపునిచ్చారని, అధికారంలోకి వచ్చాక ప్లేటు ఫిరాయించారని గుర్తు చేశారు. అనంతరం అధికారులకు సిపిఎం నేతలు వినతి పత్రం సమర్పించారు. స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని, పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని, అదానీ తదితర కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న అవినీతి ఒప్పందాలను రద్దు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, విజయవాడ వెస్ట్, సెంట్రల్, ఈస్ట్ సిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, బి.రమణారావు, పి.కష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌధా వద్ద సిపిఎం శ్రేణులు, ప్రజలను అడ్డుకుని ఫ్లెక్సీలను లాగివేస్తున్న పోలీసులు

'గాలి' ఎప్పుడో అరెస్ట్ కావాలి...

- ఖనిజ దోపిడీలో బిజెపి భాగం కాదా?
- దక్షిణాదికి ఎన్‌డిఎ తీవ్ర ద్రోహం
- విశాఖ స్టీల్‌ప్లాంట్ గనులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించాలి : సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

గాలి జనార్ధనరెడ్డి గనుల దోపిడీలో కేంద్రంలోని బిజెపి భాగస్వామేనని, ఎప్పుడో గాలి అరెస్ట్ కావాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు అన్నారు. విశాఖ ఉక్కునగరంలోని సిఐటియు కార్యాలయంలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. గాలి జనార్ధనరెడ్డి అక్రమ ఇనుప ఖనిజం తవ్వకాలు చేసి విదేశాలకు ఎగుమతి చేశాడని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించిందని, ఈ తీర్పు 16 సంవత్సరాల తర్వాత వెలువడిందని తెలిపారు. 2000 నుంచి 2008 సంవత్సరం వరకు రూ.884 కోట్ల ఇనుప ఖనిజాన్ని గాలి జనార్ధనరెడ్డి అనంతపురం జిల్లా (బళ్లారి) నుంచి విదేశాలకు ఎగుమతి చేశారని కోర్టు రుజువు చేసిందని వివరించారు. ఇది ఆనాటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అండతోనే జరిగిందని విమర్శించారు. కోట్ల రూపాయల అవినీతి సొమ్మును బిజెపి దోచుకొని దేశ సంపదను గాలికి తాకట్టు పెట్టిందన్నారు. దక్షిణ భారతంలో ఇనుప ఖనిజం ఉన్న ఏకైక ప్రాంతం బళ్లారి అని, దానిని గాలికి కట్టబెట్టి విదేశాలకు ఎగుమతి చేశారని తెలిపారు. దక్షిణ భారతంలో మరొక స్టీల్‌ప్లాంట్ రాకపోవడానికి ప్రధాన కారణం ఇనుప ఖనిజం కొరతేనని తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని బైల్ దిలా గనుల నుంచి ఇనుప ఖనిజాన్ని విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గడిచిన 35 సంవత్సరాలుగా నాణ్యమైన స్టీల్ ఉత్పత్తి చేస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు నేటికీ సొంత గనులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ లేకున్నా సొంత గనులను గాలి జనార్ధన్‌రెడ్డికి, పోస్కోతో సహా అనేక ప్రయివేట్ కంపెనీలకు కేటాయించడం దేశద్రోహమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఇప్పటికైనా సొంత గనులు సమకూర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఈ దిశగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి పాల్గొన్నారు.

రేషన్‌కార్డులకు తొలిరోజు 8,822 దరకాస్తులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డులతోపాటు పేర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు, అడ్రస్ మార్పుల కోసం, మొదటి రోజు 8,822 దరకాస్తులు అందాయి. ఇందులో అనంతపురం జిల్లాలో 587, ప్రకాశం 528, శ్రీసత్యసాయి491, కర్నూలు 473, అన్నమయ్య 394, తిరుపతి 394, వైఎస్ఆర్ కడప 381, నంద్యాల 371, పల్నాడు 366, చిత్తూరు 363, ఎన్‌టిఆర్ 359, కాకినాడ 348, నెల్లూరు 348, ఏలూరు 340, గుంటూరు 332, అనకాపల్లి 327, కృష్ణా 320, విజయనగరం 320, తూర్పుగోదావరి 312, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ 304, విశాఖపట్టణం 293, బాపట్ల 249, పశ్చిమ గోదావరి 247, శ్రీకాకుళం 194, అల్లూరి సీతారామరాజు 98, పార్వతీపురం మన్యం 83 ధరకాస్తులు ప్రభుత్వానికి అందాయి. మొత్తం దరకాస్తుల్లో మెంబర్ యాడింగ్ కోసం 5675 దరకాస్తులు రాగా, కొత్త రేషన్‌కార్డుల కోసం 1500, కార్డుల వర్గీకరణ కోసం 945, మెంబర్ తొలగింపు కోసం 278, పేర్ల తప్పుల సవరణ కోసం 268, ఎఫ్‌పి షాప్ రెన్యువల్ కోసం 23, రైస్‌కార్డులు సరెండర్ కోసం 12 ప్రభుత్వానికి అందాయి.

పాలనలో చంద్రబాబు విఫలం

- వైఎస్ జగన్

ప్రజాశకి - అమరావతి బ్యూరో

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని, కూటమి మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశమేలేదని వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం పార్లమెంట్ నియోజకవర్గాల పార్టీ పరిశీలకులు,పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కూటమి పాలనలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని, విద్య, వ్యవసాయం, వైద్య రంగాలు నిర్వీర్యమయ్యాయన్నారు. విచ్చలవిడిగా అన్ని చోట్ల అవినీతి రాజ్యం ఏలుతోందని, ఎమ్మెల్యే నుంచి ముఖ్యమంత్రి వరకు ముడుపులు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నేతలెవరూ కేసులకు ఏ మాత్రం భయపడొద్దని, రాష్ట్రంలో చాలా దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వ దుర్మార్గాలు చూసి తనలోనూ మార్పు వచ్చిందని జగన్ అన్నారు. జిల్లా నుంచి గ్రామ స్దాయి వరకు అన్ని కమిటీలు త్వరిత గతిన నియామకాలన్నీ పూర్తి కావాలన్నారు.

మూడో కాంటూరు వరకే కొల్లేరు

- పరిమితం చేయాలని సిఎంకు సిపిఎం లేఖ
- ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కొల్లేరు శాశ్వత పరిష్కారం కోసం మూడో కాంటూరు వరకు కుదించి,ఎకో సెన్సిటీవ్ జోన్‌ను 3వ కాంటూరుకు పరిమితం చేయాలని సిపిఎం రాష్ట్రకమిటీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు బుధవారం లేఖ రాశారు. కొల్లేరును మూడో నుంచి ఐదో కాంటూరుకు విస్తరింపచేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ లేఖలో ఆయన పేర్కొన్నారు. 'ఎన్నికల సమయంలో మీరు కొల్లేరు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని, 2014లో ప్రధాని మోడీ భీమవరం వచ్చిన సందర్భంగా మీ సమక్షంలో జరిగిన బహిరంగ సభలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి' అని కోరారు. పర్యావరణం, పక్షుల ఆవాసానికి కొల్లేరు నిలయం అనడంలో సందేహం లేదని, అదే క్రమంలో అనేక వందల సంవత్సరాలుగా చేపల వేట ప్రధాన వత్తిగా s జీవనాన్ని సాగిస్తున్న బిసి, ఎస్సి, ఇతర పేద ప్రజల సమస్యలను పరిష్కరించడం కూడా అంతే ప్రాధాన్యత కలిగిన అంశమని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై సుప్రీంకోర్టులో సాగుతున్న కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లీడ్ కావాలని, తక్షణం అఖిలపక్ష పార్టీల సమావేశం జరిపి క్రొల్లేరు ప్రజలను ఆదుకోవడానికి శాశ్వత పరిష్కారానికై ప్రభుత్వం చొరవ చేయాలని కోరారు. గతంలో టిడిపి హయంలోనే 1999లో కొల్లేరును 5వ కాంటూరుకు విస్తరింపచేస్తూ జివో 120ను తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఆ తర్వాత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఆ జివోను ఆపరేషన్ కొల్లేరు పేరుతో ప్రభుత్వం ఇచ్చిన సొసైటీలు, జిరాయితీ భూముల్లోని చేపల చెరువులను విధ్వంసం చేసి అమలు చేయడంతో కొల్లేరు ప్రజల బ్రతుకులు రోడ్డున పడ్డాయని వివరించారు.

వారి జీవితాలు తిరిగి యధావిధిగా కొనసాగాలంటే కొల్లేరును 5 నుండి తిరిగి 3వ కాంటూరుకు కుదించాలని, కొల్లేరు ప్రజలకు ఉపాధి కల్పించాలని, సొసైటీలు, జిరాయితీ భూములను పునరుద్ధరించాలని, మిగులు భూములు పేదలకు పంచాలని, కొల్లేరు గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన రాజకీయ పార్టీల నాయకులు ఆ ప్రాంత ప్రజలను ఆదుకుంటామని, వారికి రక్షణగా ఉంటామని వాగ్దానాలు చేశారని గుర్తుచేశారు. కాని ఆ వాగ్దానాలను అమలు చేసిన దాఖలాలు లేవని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల వల్ల కొల్లేరు ప్రజల ఉపాధి అవకాశాలు దారుణంగా దెబ్బతినడంతో ఇప్పటికే అనేక మంది దూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని వెల్లడించారు.అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని, జస్టిస్ మిత్రా కమిటీ, శ్రీరామకష్ణయ్య కమిటీల సిఫార్సులను అమలు చేయాలని కోరారు. కొల్లేరు కాలుష్యానికి అక్కడి ప్రజలు కారణం కాదని అటు కష్ణా, ఇటు ఏలూరు జిల్లాల పరిశ్రమలు విడుదల చేస్తున్న వ్యర్థాలు, మురుగు డ్రైన్లు వల్లే కాలుష్యమౌతోందని అనేక నివేదికలు స్పష్టంగా చెబుతున్నాయని తెలిపారు. కాలుష్య నివారణకు రెగ్యులేటర్లు నిర్మించాలని, కొల్లేరు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలని, ఇక్కడికి వచ్చే మురుగు డ్రైన్లు బాగు చేయాలని, ఆధునీకరించాలని, పూడిక తీయాలని, తుమ్మ, కిక్కిస, గుర్రపుడెక్క తొలగించాలని (ఛానలైజేషన్), అందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

పెనుమాకలంక తదితర గ్రామాల్లో కరకట్టలు లేకపోవడంతో వరద నీరు గ్రామాలపైకి వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొల్లేరు ఆపరేషన్ సందర్భంగా ప్రజలకు అప్పటి ప్రభుత్వాలు ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరారు. కొల్లేరు పక్షులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో ప్రజలను రక్షించుకోవడం, వారి ఉపాధిని కాపాడటం కూడా అంతే ముఖ్యమని భావిస్తున్నట్లు తెలిపారు.

అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని, భీమవరంలో ప్రధాని మోడీ ఇచ్చిన హామీని నిలబెట్టుకొనేలా 5 నుంచి 3వ కాంటూరుకు కుదించాలని కోరారు. అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ సున్నిత ప్రాంత (ఎకో సెన్సిటీవ్ జోన్) పరిధి కాంటూరు 3 లోపునకు పరిమితం చేసేలా కేంద్రం, పర్యావరణ మంత్రిత్వ శాఖ తగు చర్యలు తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

మంత్రుల సభను బహిష్కరించిన దళితులు

- పారిశ్రామిక హబ్‌కు మంత్రుల శంకుస్థాపన
- నిరసన తెలపకుండా పోలీసుల పహరా
- ఐనంపూడిలో సిపిఎం నేతలు, దళితుల అరెస్టు

కృష్ణాజిల్లా పామర్రు మండలం ఐనంపూడిలో పహారా కాస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - పామర్రు, గుడ్లవల్లేరు, మచిలీపట్నం అర్బన్

కృష్ణాజిల్లా పామర్రు మండలం ఐనంపూడి గ్రామ దళితవాడ బుధవారం పోలీసుల దిగ్బంధంలో ఉండిపోయింది. ఆ గ్రామంలో రూ.11 కోట్లకుపైగా నిధులతో 650 ఎకరాల్లో పారిశ్రామిక హబ్ నిర్మాణానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా శంకుస్థాపన చేశారు. అయితే, హబ్ ఏర్పాటుకు కేటాయించిన భూమిని తమకు పంచాలని ఆ గ్రామ దళిత కాలనీవాసులు గత కొన్నేళ్లుగా సిపిఎం, ప్రజాసంఘాల సహకారంతో పోరాడుతున్నారు. కేసులకు సైతం భయపడకుండా న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూనే న్యాయబద్ధంగా ఆ భూమిని తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శంకుస్థాపన కార్యక్రమం నిలిపివేయాలని ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు... సిపిఎం పామర్రు మండల కార్యదర్శి ఓడుగు గంగాధర్ ప్రసాద్, సీనియర్ నాయకులు ముళ్ళపూడి విల్సన్‌తోపాటు గ్రామ దళితులు నంబూరు జోసఫ్ తంబి, మలగజ్జి వెంకటేశ్వరరావులను అరెస్టు చేశారు. అనంతరం వారిని గుడ్లవల్లేరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. శంకుస్థాపన కార్యక్రమం ముగిసేంత వరకు గ్రామ దళితులను నిర్బంధంలో ఉంచారు. దీంతో దళితవాడ వాసులెవరూ శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్లకుండా నిరసన తెలిపారు. గ్రామ సర్పంచ్ పరంజ్యోతి సభా స్థలికి వచ్చి తమ గ్రామాభివద్ధికి వివిధ పనుల నిమిత్తం రూ.1.95 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాకు వినతిపత్రం ఇచ్చి తాను కూడా సభ నుండి వెళ్లిపోతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సిపిఎం నాయకులను, దళితులను విడుదల చేశారు.

భూములను పేదలకు పంచాలి : సిపిఎం

ప్రభుత్వ మిగులు భూములను అభివద్ధి పేరుతో పారిశ్రామికవాడకు కేటాయించకుండా భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని అడిగిన సిపిఎం నేతలను, గ్రామ దళితులను అరెస్ట్ చేసి గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తీవ్రంగా ఖండించారు. మిగులు భూముల జాబితాలో ఉన్న సుమారు 11 ఎకరాల భూమిని కొంతమంది భూస్వాములు ఏళ్ల తరబడి అక్రమంగా అనుభవించారని తెలిపారు. సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యాన దళితులు పోరాడారని తెలిపారు. దీంతో ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని అడిగినందుకు ఐనంపూడి గ్రామానికి చెందిన 45 మందిపై మూడు కేసులు పెట్టి వేధించారని తెలిపారు. ఆరేళ్లుగా కోర్టులు చుట్టూ తిరుగుతూనే ఉన్నారన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం పేదల విజ్ఞప్తులను మన్నించకుండా పారిశ్రామికవాడ పేరుతో ఈ భూములను పెద్దలకు అప్పగించడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ఆ భూముల కోసం పోరాడిన గ్రామ పేదలకు పంచాలని కోరారు.

రామజోగయ్య శాస్త్రికి ఆత్రేయ పురస్కారం

ప్రజాశక్తి-సీతమ్మధార (విశాఖపట్నం)

రామజోగయ్యశాస్త్రిని సన్మానిస్తున్న అతిథులు

ఆచార్య ఆత్రేయ 104వ జయంతి సందర్భంగా విశాఖ డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆత్రేయ స్మారక కళాపీఠం ఆధ్వర్యాన సినీ రచయిత రామ జోగయ్యశాస్త్రికి ఆత్రేయ పురస్కారంతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యానికి తన కలం ద్వారా ప్రాణం పోస్తున్న కవి రామజోగయ్య శాస్త్రి అని కొనియాడారు. రాజ్యసభ మాజీ సభ్యులు పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. గురువు సిరి వెన్నెలను స్ఫూర్తిగా తీసుకొని అన్ని వర్గాల ప్రేక్షకులు మేచ్చే గీతాలు రాస్తున్న మహోన్నత వ్యక్తి రామ జోగయ్య శాస్త్రి అని కొనియాడారు. సినీ నిర్మాత, ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ సమాజానికి అవసరమైన సాహిత్యాన్ని అందించడంలో రామ జోగయ్య గుర్తింపు పొందారని పేర్కొన్నారు.

సన్మాన గ్రహిత రామ జోగయ్యశాస్త్రి మాట్లాడుతూ ఆత్రేయ వంటి గొప్ప వ్యక్తి పేరిట పురస్కారం లభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆత్రేయ స్మారక కళా పీఠం ప్రధాన కార్యదర్శి గంటి మురళీ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పోర్టు ట్రస్టు కార్యదర్శి టి.వేణుగోపాల్, ప్రముఖ రచయితలు మా శర్మ, ఎర్రా ప్రగడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఆత్రేయ గీతాలు

ఈ సందర్భంగా ఆత్రేయ గీతాలతో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. శభర జోగారావు, ఎక్కినపల్లి శైలజ పాడిన నీలి మేఘమా.. రాజేంద్రప్రసాద్, లహరి పాడిన పువ్వు పువ్వు ఏం పువ్వు... రమేష్ పట్నాయక్, శ్రావ్య పాడిన మెల్ల మెల్ల మెల్లగా.. శ్రీనివాస్, దీప్తి పాడిన కన్నులు నీవే కావాలి.. రమేష్, సత్యశ్రీ పాడిన తొలి చూపు చూసింది.. కూర్మనాదం పాడిన తలచినదీ జరిగినదా.. కొణతాల వెంకట సురేష్ పాడిన పల్లవించనా గొంతులో.. ధీరాజ్, శైలజ పాడిన వాడుక మరచెద వేళ.. వంటి గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సంగీత ప్రేమికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాధితులపై ట్రోల్స్ హేయం

- పహల్గాం బాధిత మహిళలకు అండగా నిలవాలి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

పహల్గాం ఉగ్రవాద దాడిలో ఆత్మీయులను కోల్పోయిన హిమాన్షీ నర్వాల్, ఆరతి మీనన్‌లపై సోషల్ మీడియాలో వికృత పోస్టులు చేయడం అత్యంత హేయమైన చర్యని పలు మహిళా, ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో అనంతపురంలోని ఎన్‌జిఒ హోమ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెవివి నాయకులు డాక్టర్ ప్రసూన ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. పెళ్లయిన పది రోజులకే భర్తను కోల్పోయిన హిమాన్షీ, తండ్రిని పోగొట్టుకున్న ఆరతిపై కనీస మానవత్వం లేకుండా సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన పోస్టులు పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, చంపిన వారి మతాన్ని బట్టి ఆ మతస్తులను హింసించవద్దని చెప్పిన హిమాన్షిని అభినందించాల్సింది పోయి అతి ఘోరంగా వేధిస్తుండడం దుర్మార్గమన్నారు. ఆమె ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లోకి చొరబడి ఆమె వ్యక్తిగత జీవితాన్ని దుర్భాషలాడుతున్నారని అన్నారు. జాతీయ మహిళా హక్కుల కమిషన్ స్పందించినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి వారిని అరికట్టడంలో ఎందుకు చర్య తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ఇలాంటి పోస్టులను నిలిపివేసేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు శేకన్న, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, యుటిఎఫ్, ఆవాజ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి (తిరుపతి జిల్లా)

పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి రూరల్ సిఐ రవినాయక్ తెలిపిన మేరకు వివరాల ప్రకారం.. ఊరందూరు ఎస్‌టి కాలనీకి చెందిన జె.మురళి (39), ఆయన సమీప బంధువు ఎన్.శంకర్ (36) గ్రామ శివారులోని పొలానికి వెళ్లి వస్తుండగా ఈదురుగాలులతో వర్షం కురిసింది. అదే సమయంలో పిడుగు పడడంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. అయితే, వీరిద్దరు రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో వారికోసం గాలించగా పంటపొలాలలో మృతి చెంది పడి ఉన్నారు. మృతుల కుటుంబ సభ్యులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సెయిల్ పిపిఎలో అవకతవకలు సరిదిద్దాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సెంబ్‌కార్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ (సెయిల్) సంస్థతో విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన ఒప్పంద ప్రతిపాదనల్లో ఉన్న అవకతవకలను సరిదిద్దాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. సెయిల్ నుంచి 660 మెగావాట్లను 12 ఏళ్ల పాటు విద్యుత్ పంపిణీ సంస్థలు తీసుకునే ఒప్పందంపై విద్యుత్ నియంత్రణ మండలి బుధవారం విచారణ జరిపింది. వర్చువల్‌గా పాల్గొన్న బాబూరావు మాట్లాడుతూ సెయిల్ మూల వ్యయాన్ని రూ.2200 కోట్లు అధికంగా చూపించి లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఒక మెగావాట్‌కు సగటు వ్యయం రూ.5.37 కోట్లు ఉండగా, రూ.7.3 కోట్లు చూపడం పూర్తిగా మోసపూరితమని పేర్కొన్నారు. దీనిద్వారా థర్మల్ విద్యుత్ యూనిట్‌కు అధిక ధరలు నిర్ణయించి వినియోగదారులపై భారాలు మోపడానికి కుట్ర పన్నారని విమర్శించారు. కొందరు అవినీతి ఉన్నతాధికారులు, పాలక పార్టీల నేతలు, కార్పొరేట్ కంపెనీలు కూడగట్టుకొని విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025-26 నుంచి సరఫరా ప్రతిపాదన ఉండగా 2024-25 నుంచే ఫిక్స్‌డ్ చార్జీలు రూ.1029కోట్లు చెల్లించాలని కోరుతూ కంపెనీ మరో మోసానికి పాల్పడుతోందన్నారు. 2024-25 సంవత్సరం పన్నుల ఖర్చులను కలిపి అంచనాలు రూపొందించడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. సెంట్రల్ ట్రాన్స్‌మిషన్ సంస్థ ద్వారా సరఫరా వ్యయం, నష్టాలు ఎక్కువగా ఉన్నందున ఈ భారాలు వినియోగదారులపైనే పడతాయని తెలిపారు. వివిధ రూపాల్లో వేలాది కోట్లు అదనపు వ్యయం చూపించి యూనిట్‌కు అధిక ధరలు నిర్ణయించడానికి ఎపిఇఆర్‌సిని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేయటం గర్హనీయమని పేర్కొన్నారు. ఒప్పంద ప్రతిపాదనలో ఉన్న లోపాలను సరిదిద్దాలని, లేదంటే తిరస్కరించాలని కోరారు. మైనింగ్ మాఫియా అక్రమాలపై విచారణ జరిగినట్లే విద్యుత్ మాఫియాపై విచారణ జరిపి అవకతవకలు పాల్పడిన వారిని జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. యాక్సిస్ సంస్థ అడ్డగోలు ప్రతిపాదనలకు ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగి విద్యుత్ నియంత్రణ మండలి యూనిట్‌కు రూ.4.60 ధర నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేయడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు.

పిఠాపురంలో అమానుషం

- చిన్నారిని బావిలో పడవేసిన వైనం

ప్రజాశక్తి-పిఠాపురం(కాకినాడ జిల్లా)

చిన్నారి ఫైల్ ఫొటో

ఐదు నెలల చిన్నారిని బావిలో పడేసి హత్య చేసిన సంఘటన కాకినాడ జిల్లా పిఠాపురంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జగ్గయ్య చెరువు కాలనీలో పి.దుర్గారావు, అన్నవరం దంపతులు నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె శైలజ రెండేళ్ల క్రితం వివాహమైంది. ఇటీవల ఆమెకు ఆడబిడ్డ పుట్టింది. దీంతో, జగ్గయ్య చెరువులోని పుట్టింటిలో ఉంటోంది. ఈ నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో శైలజ పక్కన పాప లేకపోవడంతో పెద్దగా కేకలు వేసింది. కుటుంబ సభ్యులతో కలిసి ఇల్లంతా వెతికినా చిన్నారి ఆచూకీ లభ్యంకాకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాలించగా వారింటికి సమీపంలోని బావిలో చిన్నారి పడి ఉండడాన్ని గుర్తించారు. అక్కడే శైలజ తల్లి అన్నవరం సెల్‌ఫోన్‌ను గమనించారు. పాప మృతదేహాన్ని బయటకు తీసి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటన జరిగిన ఇంటి ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలు వేసి ఉండటాన్ని గుర్తించారు. హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు.

స్పెషల్ డిఎస్‌సిపై గిరిజన సంఘాలతో చర్చలు

- నేడు అమరావతికి రావాలని సిఎంఒ పిలుపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

షెడ్యూల్డు ప్రాంతంలో ఆదివాసీల ప్రత్యేక డిఎస్‌సిని డిమాండ్ చేస్తూ ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) గిరిజన సంఘాలను గురువారం సాయంత్రం 4 గంటలకు చర్చలకు అమరావతికి రావాలని ఆహ్వానించినట్లు తెలిసింది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకై మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ఏప్రిల్ 20న ప్రభుత్వం విడుదల చేయగా, ఏజెన్సీలో స్పెషల్ డిఎస్‌సి, జిఒ నెం.3 పునరుద్ధరణ కోసం గిరిజన సంఘాల ఆందోళనలు మిన్నంటాయి. మే 2,3 తేదీలలో ఏజెన్సీ బంద్‌కు పిలుపునివ్వగా జయప్రదమైంది. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని గిరిజన సంఘాల ప్రతినిధులు కలవగా, కేబినెట్‌లో చర్చిస్తామని హామీ ఇచ్చారు. స్పష్టమైన హామీ కావాలని సంఘాల నాయకులు మంత్రిని కోరారు. ఈ నేపథ్యంలోనే సిఎంఒ అధికారులు గిరిజన సంఘాల జెఎసి ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారని సమాచారం. ఇదిలా ఉండగా, గురువారం కేబినెట్ సమావేశం జరుగుతుందా లేదా అనే విషయం ఇంకా తేల్లేదు. గురువారంనాడు కేబినెట్ సమావేశం నిర్వహణ కోసం కొన్ని రోజుల క్రితం నిర్ణయించగా, భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్ దృష్ట్యా ప్రధాని మోడీ గురువారం ఉదయం ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. ఆ భేటీకి చంద్రబాబు హాజరయ్యేట్లయితే కేబినెట్ సమావేశం వాయిదా పడుతుందని అధికార వర్గాలు వెల్లడించాయి.

సాంబయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

- ఎపి రైతు, కౌలు రైతుల సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బాపట్ల జిల్లా పర్చూరు మండలం వీరన్నపాలెంలో పొగాకు కొనుగోలు జరగక, అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్య చేసుకున్న ఉప్పుటూరు సాంబయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతుల సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల ప్రధాన కార్యదర్శులు కె.ప్రభాకర్‌రెడ్డి, ఎం.హరిబాబులు బుధవారం ప్రకటన విడుదల చేశారు. 13 రకాల ధృవీకరణ పత్రాలతో సంబంధం లేకుండా సాంబయ్య ఆత్మహత్యను సుమోటోగా తీసుకుని ఎక్స్‌గ్రేషియా రూ.7 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేయడంతోపాటు, పిల్లలను రెసిడెన్షియల్ కాలేజిల్లో చదివించాలని కోరారు. సాంబయ్య గత ఏడాది మూడెకరాల్లో, ఈ ఏడాది ఐదెకరాల్లో పొగాకు సాగు చేశాడని, రెండేళ్ల పంట అమ్ముడుపోలేదన్నారు. అప్పుల బాధ తట్టుకోలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ధరకు తగ్గకుండా పొగాకును కొనుగోలు చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ సర్దుబాటులో 'ఫెర్రో'కు వెసులుబాటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలకు ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ (ఎఫ్‌పిపిసిఎ) చార్జీల వసూళ్లల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) వెసులుబాటు కల్పించింది. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో రూ.15,485 కోట్లు భారం మోపిన విషయం తెలిసిందే. ఈ భారాల వల్ల పరిశ్రమలు నడపలేకపోతున్నామని ఆంధ్రప్రదేశ్ ఫెర్రో అల్లాయిస్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఎపిఇఆర్‌సికి విజ్ఞప్తి చేశాయి. చార్జీల వసూలుకు ఇచ్చిన గడువును పెంచాలని కోరడంతో ఎపిఇఆర్‌సి బుధవారం ప్రస్తుతం ఉన్న రికవరీల్లో మార్పులు చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 18 నెలలుగా ఉన్న రికవరీని 27 నెలల వరకు అవకాశం కల్పించింది.

ఎపి ఐసెట్‌కు 90.83 శాతం హాజరు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

రాష్ట్ర వ్యాప్తంగా ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన సంయుక్త ప్రవేశ పరీక్ష ఎపి ఐసెట్ -2025 ప్రశాంతంగా ముగిసింది. బుధవారం రెండు సెషన్లలో జరిగిన ఈ పరీక్షకు 37572 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా 34131 మంది హాజరయ్యారు. ఉదయం సెషన్ పరీక్షకు 90.15 శాతం మంది, మధ్యాహ్నం సెషన్‌కు 91.52 శాతం మంది హాజరయ్యారు. మన రాష్ట్రంతో పాటు, హైదరాబాద్ కేంద్రంలో కలుపుకొని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు సెట్ కన్వీనర్ ఆచార్య ఎం శశి తెలిపారు. ఉదయం నిర్వహించిన మొదటి సెషన్ పరీక్ష సెట్ కోడ్ ఎయు ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్ విడుదల చేయగా, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్ష సెట్ కోడ్ ఎయు రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్ ధనంజయరావు విడుదల చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్ కిశోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎ అనుమతి పునరుద్ధరించాలి

- సిఎస్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అనంతపురంలోని రూరల్ డవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి)కి ఎఫ్‌సిఆర్‌ఎ కింద విదేశాల నుంచి నిధులను పొందేందుకు అనుమతులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను బుధవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. 1969లో విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులు ఆర్‌డిటిని స్థాపించారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం, అన్యాయాలను నిర్మూలించడానికి, సమాన అవకాశాలు, సంపదను అందరికీ అందించే లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. విద్య, వైద్యం, గృహనిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికి ఈ సంస్థ విశేష కృషి చేసిందన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లను స్థాపించి ప్రతిరోజూ మూడు వేల మందికి సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎ లైసెన్స్‌ను పునరుద్ధరించకుండా నిలుపుదల చేసిందన్నారు. ఎఫ్‌సిఆర్‌ఎ సమస్యను అత్యవసరంగా పరిష్కరించకపోతే దశాబ్దాలుగా కొనసాగుతున్న సేవలకు ఆటంకం ఏర్పడే ప్రమాదముందని సిఎస్ దృష్టికి తీసుకువచ్చారు.

అల్లూరి స్ఫూర్తితో ప్రజాపోరాటాలు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

అల్లూరి వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ప్రజాపోరాటాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో బుధవారం అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి ఫోటోకు పూలదండ వేసి నివాళులు అర్పించిన అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ 1924లో అల్లూరి ప్రాణత్యాగం చేశారన్నారు. అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యపోరాటంలో గిరిజనులను కూడగట్టి బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. గిరిజనులకు జరుగుతున్న దోపిడీ నుంచి కూడా వారిని విముక్తి చేసేందుకు ఆయన జీవితాంతం పోరాడారన్నారు. నేడు పాలకవర్గాలు ఏజెన్సీ ప్రాంతాల్లోని భూములు, అటవీ సంపదతో పాటు గనులనూ అదాని, అమిత్‌షా కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. గిరిజనుల రక్షణకు 1/70 యాక్ట్‌తో పాటు గ్రామ సభలకు అధికారాలు ఉన్నాయన్నారు. కులగణన జరపాలని సిపిఎంతో పాటు అనేక విపక్షాలు డిమాండ్ చేస్తే ఇది అర్బన్ నక్సలిజం అని కబుర్లు చెప్పిన మోడీ నేడు చేపడతామని అంగీకరించారన్నారు. డిఎస్‌సి రిక్రూట్‌మెంట్‌లో ఆదివాసీలకు న్యాయం చేయాలి. జీఓ నెంబరు 3ని వేరే రూపంలో పునరుద్ధరిస్తామని అరకు పర్యటనలో సిఎం చంద్రబాబు చెప్పారని, దానిని పునరుద్ధరించకుండానే డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. 1600 పోస్టులకు గాను 54 పోస్టులకు గిరిజనులకు దక్కుతాయన్నారు. రెండు రోజుల పాటు గిరిజనుల బంద్ విజయవంతం కావడంతో తప్పనిసరి పరిస్థితిలో ప్రభుత్వం చర్చలకు సిద్ధపడిందన్నారు. జీఓ నెంబరు 3ని వేరే రూపంలో పునరుద్ధరిస్తూ ఆర్డినెన్స్ తేవాలన్నారు. ఇప్పటికే 1200మంది తాత్కాలిక ఉద్యోగులు అక్కడ పనిచేస్తున్నారని, గిరిజనులకు ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి గిరిజనులకు మాత్రమే ఉద్యోగాలిచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి. బలరాం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితమంతా గమనిస్తే పరిశీలించడం, అధ్యయనం చేయడం, ప్రజలను కూడగట్టడంతో పోరాటాలు చేసేవారన్నారు. పార్లమెంట్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అల్లూరి నడయాడిన నేలలో ఆనాటి చారిత్రక చిహ్నాలు కనుమరుగయ్యే ప్రమాదముందని, ప్రభుత్వం ఆర్కియాలజీ డిపార్టుమెంట్ చిహ్నాలను భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, బి.తులసీదాస్, ఎవి నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, వివిధ ప్రజాసంఘాల నాయకులు వై.కేశవరావు, ఆంధ్ర మాల్యాద్రి, వై.అచ్యుతరావు, కె.హరికిషోర్, ఎం. హరిబాబు, రామన్న, అనిల్, రామ్మోహన్, గుండు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి తిరుపతిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

- హాజరుకానున్న సిపిఎం అగ్రనేతలు ఎంఎ బేబీ, బివి రాఘవులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

తిరుపతిలో ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతాయని, ఈ సమావేశాలకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి నాగరాజు తెలిపారు. యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో పాతికేళ్ల తర్వాత రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా 8న రాష్ట్ర కార్యదర్శివర్గం సమావేశం జరగనుందని, అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు ఎమ్మెస్ సుబ్బలక్ష్మి విగ్రహం నుంచి భారీ ప్రజాప్రదర్శన జరుగుతుందని, తర్వాత కచ్చిపి ఆడిటోరియంలో సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభను ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేదల సమస్యలు పరిష్కారం కావడం లేదని, దందాలు పెరిగాయని, అవినీతి విచ్చలవిడిగా ఉందని వీటిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు టి సుబ్రమణ్యం, ఎస్ జయచంద్ర, ఆర్ లక్ష్మి, పి సాయిలక్ష్మి, మాధవ, పి వేణు గోపాల్, రవి పాల్గొన్నారు.

డిజైన్ల అనుమతులకు సత్వర చర్యలపై సూచన

కేంద్రానికి నివేదిక ఇస్తాం : విదేశీ నిపుణుల బృందం

ప్రాజెక్టు కార్యాలయంలో సమీక్షా సమావేశంలో విదేశీ నిపుణుల బృందం

ప్రజాశక్తి - పోలవరం

డయాఫ్రం వాల్ నిర్మాణంలో మిగతా పానెళ్ల నిర్మాణం, గ్యాప్ 1, 2 నిర్మాణాల కోసం డిజైన్ల అనుమతుల విషయంలో సత్వర చర్యలు తీసుకోనున్నట్లు కేంద్రానికి నివేదిక ఇవ్వనున్నట్లు విదేశీ నిపుణుల బృందం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో జల వనరుల శాఖాధికారులు, కాంట్రాక్టు కంపెనీలతో విదేశీ నిపుణుల బృందం సమీక్షా సమావేశం మూడో రోజు బుధవారమూ కొనసాగింది. ఈ నెల నాలుగో తేదీన పోలవరం ప్రాజక్టుకు చేరుకున్న విదేశీ నిపుణుల బృందం గత మూడు రోజుల్లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అతి కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణానికి అవసరమయ్యే అంశాలు పరిశీలించింది.

డయాఫ్రం వాల్ నిర్మాణం, బట్రస్ డ్యాం నిర్మాణం విషయంలో అధికారులకు పలు సూచనలు చేసింది. ఈ సమావేశంలో విదేశీ నిపుణులు రిచర్డ్ డొనెల్లీ, సి హించ్ బెర్గర్, జియాన్ ఫ్రాన్కో డి సిక్కో, డేవిడ్ బి పాల్, సిఇ నరసింహమూర్తి, పిపిఎ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, కేంద్ర జల సంఘం అధికారులు సరబ్జిత్ సింగ్ భక్షి, రాకేష్ తేజ, అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, కేంద్ర మట్టి రాతి నాణ్యతా పరిశీలనా కేంద్రం అధికారులు మనీష్ గుప్తా, లలిత్ కుమార్ సోలంకి, మేఘా కంపెనీ ప్రతినిధి అంగర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షను ప్రారంభిస్తున్న సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత సీతారాం

ఇళ్ల కూల్చివేతపై అల్లూరి స్ఫూర్తితో పోరాటం

- పాలకోడేరు ఎఎస్ఆర్ నగర్‌లో నిరాహార దీక్షలో మంతెన సీతారాం

ప్రజాశక్తి - భీమవరం

పేదల ఇళ్ల కూల్చివేతలు ఆపి, వారికి ప్రత్యామ్నాయం చేసే వరకూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పోరాటం సాగిస్తామని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మంతెన సీతారాం అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు అల్లూరి సీతారామరాజు నగర్‌లో పేదల ఇళ్ల కూల్చివేతను నిరసిస్తూ ఇళ్ల శిథిలాల మధ్యలో బుధవారం సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ నిరాహార దీక్ష చేశారు. అల్లూరి 101వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ దీక్షలో కూర్చున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్‌కు మంతెన సీతారాం పార్టీ కండువా వేసి దీక్షను ప్రారంభించారు. తొలుత అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంతెన సీతారాం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పుట్టిన మోగల్లు గ్రామానికి ఆనుకుని ఉన్న అల్లూరి సీతారామరాజు నగర్‌లో పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చి ఆయన ఆశయాలను తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికైనా ఉండి నియోజకవర్గంలో పేదల ఇళ్ల కూల్చివేత ఆపాలని డిమాండ్ చేశారు. జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ పేదల ఇళ్ల వల్ల రాజు కాలువ కలుషితమవుతుందనేది వాస్తవం కాదన్నారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజుకు అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే కాలుష్య నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టాలో తెలుసుకోవాలని హితవు పలికారు. ఇళ్లు కోల్పోయిన నిరుపేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరహార దీక్షకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్‌రాజు, పట్టణ పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం వైకుంఠరావు, ఎపి రైతుసంఘం నాయకులు బాలం విజయ్‌కుమార్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. గోపాలన్‌కు బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి ఎం రత్నరాజు కొబ్బరి నీళ్లు ఇచ్చి బుధవారం సాయంత్రం దీక్షను విరమింపజేశారు.

కోనేర్ల పునరుద్ధరణకు చర్యలు

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో పాడుబడి ఉన్న కోనేర్లను పునరుద్ధరించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు చేపట్టింది. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులు ఆదేశాలు జారీచేసినట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆ శాఖ వెల్లడించింది. ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ కోనేర్ల పునరుద్ధరణపై దృష్టి సారించి, ఉపాధిహామీ పథకంలో ఈ పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించినట్లు పేర్కొంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న 400 కోనేర్లను అధికారులు ఈ సందర్భంగా గుర్తించినట్లు వెల్లడించింది. వీటిని పునరుద్ధరించి జూన్, 2025 నాటికి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపింది.

తగ్గిన రూపాయి

న్యూఢిల్లీ : పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు చోటు చేసుకున్న వేళ డాలర్‌తో రూపాయి మారకం విలువ ఒత్తిడికి గురైంది. బుధవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 45 పైసలు క్షీణించి 84.80కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్సేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 84.65-84.47 మధ్య కదలాడింది. ముడి చమురు బ్యారెల్ ధర 3.03 శాతం తగ్గి 63.59 వద్ద ముగిసింది.

విశాఖలో సివిల్ మాక్ డ్రిల్

- ఎమర్జెన్సీ సమయంలో సన్నద్ధతపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఇచ్చిన ఆదేశాల మేరకు విశాఖలో పలు చోట్ల బుధవారం సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. అనుకోని రీతిలో ఉగ్రదాడులు జరిగినా, బాంబులు పేలినా, అగ్ని ప్రమాదాలు సంభవించినా ఎలా వ్యవహరించాలనే అంశాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ దళాలు ప్రదర్శనలు ఇచ్చాయి. ఆపరేషన్ అభ్యాస్ పేరుతో విశాఖ వన్‌టౌన్ పరిధిలోని రాణిబొమ్మ సెంటర్, క్వీన్ మేరీ బాలికోన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం వేర్వేరుగా నిర్వహించిన ఆపరేషన్లలో సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్, పోలీసు, జివిఎంసి, రెవెన్యూ, సివిల్ సప్లైస్, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, పలువురు వలంటీర్లు భాగస్వామ్యమయ్యారు. ముందుగా రాణిబొమ్మ సెంటర్‌లో రెండు భవనాల్లో ఉగ్రమూకలు పొగ బాంబులతో దాడులు చేయగా స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపు చేశారు. వెనువెంటనే సంఘటనా స్థలానికి మాస్కులు ధరించి చేరుకున్న ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, సహాయక సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్న ప్రజలను కాపాడారు. నిచ్చెన సాయంతో కొందరిని కిందకు దించగా, మరికొందరిని భద్రతా సిబ్బంది మెట్ల మార్గం ద్వారా కిందకు తీసుకొచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన ప్రమాద స్థలానికి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వైద్య శిబిరాలకు తరలించి ప్రథమ చికిత్స అందజేశారు.

వన్‌టౌన్ పరిధిలోని క్వీన్ మేరీ బాలికోన్నత పాఠశాలలో ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ప్రత్యేకంగా మాక్‌డ్రిల్ నిర్వహించాయి. ఉగ్రమూకల దాడుల నేపథ్యంలో తరగతి గదుల్లో చిక్కుకున్న విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎలా రక్షించాలో, వారు ఎలా వ్యవహరించాలో ప్రదర్శనలు ఇస్తూ అప్రమత్తం చేశాయి. అలారం మోగినప్పుడు ఏ విధంగా స్పందించాలో.. సేఫ్ జోన్‌కు ఎలా చేరుకోవాలో తెలిపాయి. రోప్‌ల సాయంతో భవనాలపై నుంచి కిందకు ఎలా దిగాలో చేసి చూపించాయి. ఈ క్రమంలో ఎస్‌డిఆర్‌ఎఫ్ ప్రత్యేక వాహనంలో ఉండే పరికరాల వినియోగం, వాటితో ప్రమాదం నుంచి ఎలా తప్పించుకోవచ్చో ప్రజలకు అవగాహన కల్పించారు.

భవనంలో చిక్కుకున్న ప్రజలను రక్షిస్తున్న రక్షణ దళాలు

క్షతగాత్రులను వైద్య శిబిరానికి తరలిస్తున్న వలంటీర్లు

పిఎన్‌బి ఫలితాలు ఆకర్షణీయం

- క్యూ4 నికర లాభాల్లో 51 శాతం వృద్ధి
- తగ్గిన మొండి బాకీలు
- డివిడెండ్‌కు బోర్డు ఆమోదం

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.4,567 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.3,010.27 కోట్ల లాభాలతో పోల్చితే ఏకంగా 51.7 శాతం వృద్ధి నమోదయ్యింది. గడిచిన క్యూ4లో పిఎన్‌బి నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 3.8 శాతం పెరిగి 10,756.98 కోట్లుగా చోటు చేసుకుంది. 2024-25కు గాను రూ.2 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.2.90 లేదా 145 శాతం డివిడెండ్ చెల్లించడానికి పిఎన్‌బి బోర్డు ఆమోదం తెలిపింది. దీనికి వార్షిక సాధారణ సమావేశం (ఎజిఎం)లో వాటాదారుల అనుమతి లభించాల్సి ఉంటుంది. అదే విధంగా బేసల్ 111లో కంప్లయంట్ బాండ్స్‌ను జారీ చేయడం ద్వారా రూ.8,000 కోట్లు సమీకరించడానికి పిఎన్‌బి బోర్డు ఆమోదం తెలిపింది.

2025 మార్చి నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు (జిఎన్‌పిఎ) 178 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 3.95 శాతానికి తగ్గాయి. 2024 ఇదే మార్చి నాటికి 5.73 శాతం జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. నికర నిరర్థక ఆస్తులు 0.73 శాతం నుంచి 0.40 శాతానికి పరిమితమయ్యాయి. గడిచిన క్యూ4లో గ్లోబల్ రుణాల జారీ 13.56 శాతం పెరిగి రూ.11,16,637 కోట్లకు చేరాయి. ఇవి 2024 మార్చి నాటికి రూ.9,83,325 కోట్లుగా ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం 2024-25లో మొత్తం నికర లాభాలు రూ.16,630 కోట్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాదిలో రూ.8,245 కోట్ల లాభాలతో పోల్చితే రెట్టింపు పైగా వృద్ధి సాధించినట్లయ్యింది. ఇదే సమయంలో రూ.1,20,285 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.1,38,070 కోట్లుగా నమోదయ్యింది.

రాష్ట్రం అప్పులపై వైసిపి పిల్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని టిడిపికూటమి ప్రభుత్వ రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేస్తోందంటూ వైసిపి దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం బుధవారం విచారించింది. రాష్ట్ర ఖనిజాభివద్ధి సంస్థ (ఎపిఎండిసి) ద్వారా రూ.9 వేల కోట్ల అప్పులను బాండ్ల రూపంలో సేకరణకు ఇచ్చిన ఉత్తర్వులపై వివరణ ఇవ్వాలంది. కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రతివాదులైన కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎపిఎండిసి వైస్ ఛైర్మన్ ఇతరులకు నోటీసులు ఇచ్చింది. విచారణను వాయిదా వేసింది.

రూ. 5 లక్షలు డిపాజిట్ తరువాతే వాదనలు: కెఎ పాల్‌కు హైకోర్టు ఆదేశాలు

పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలంటూ పిటిషన్ వేసిన ప్రజాశాంతి వ్యవస్థాపకుడు కెఎ పాల్‌కు రూ.5 లక్షలను డిపాజిట్ చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మొత్తాన్ని హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద చేశాకే పిల్‌ను విచారిస్తామని ప్రకటించింది. పిల్ దాఖలు వెనుక ఉన్న సదుద్దేశం ఉందని నిరూపించుకోవాలని పేర్కొంది. వేసవి సెలవుల తర్వాత విచారణ చేస్తామని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం బుధవారం ప్రకటించింది. ప్రవీణ్ మృతి వెనుక వాస్తవాలు తెలియాలంటే పోలీసులు సిసిటివి ఫుటేజీలను భద్రపరిచేలా ఉత్తర్వులు ఇవ్వాలని పాల్ కోరారు. దర్యాప్తు చేసిన పోలీసులు సేకరించిన సిసిటివి ఫుటేజీల్లో ఎక్కడా కూడా ప్రవీణ్ ముఖం కనిపించడం లేదన్నారు.

నిర్లక్ష్యంగా కారు డ్రైవింగ్ : ఆటో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - గరుగుబిల్లి (పార్వతీపురం మన్యం జిల్లా)

నిర్లక్ష్యంగా ఓ కానిస్టేబుల్ కారు నడుపుతూ ఆటోను వెనుక నుండి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందారు. ఈ సంఘటన పార్వతీపురం మన్యం జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉల్లిభద్ర గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ బనిశెట్టి గణేష్ (42) మంగళవారం సాయంత్రం రావుపల్లి గ్రామం నుంచి పార్వతీపురం వెళ్తుండగా సీతారాంపురం జంక్షన్ వద్ద ఖడ్గవలస నుంచి పార్వతీపురం వెళ్తున్న గరుగుబిల్లి పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆరిక ప్రసాద్ నిర్లక్ష్యంగా కారు నుడుపుతూ ఆటోను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గణేష్‌కు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఈ ప్రమాదంపై పోలీసులు నమోదు చేయకపోవడంతో పోలీసు స్టేషన్ ఎదుట సిపిఎం నాయకులతో కలిసి గణేష్ కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు. అనంతరం మృతదేహంతో ఉల్లిభద్ర రహదారిపై ఆందోళన చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఎస్ఐ రమేష్ నాయుడు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ముదివేడు నిర్వాసితులకు నష్టపరిహారమివ్వాలి

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

అన్నమయ్య జిల్లా ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని, పునరావాసం కల్పించాలని, లీజు బకాయిల చెల్లించాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా మంగళగిరిలోని సిసిఎల్ఎ కార్యాలయం వద్ద నిర్వాసితులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అనంతరం సిసిఎల్ఎ అడిషనల్ కమిషనర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుంటే జూన్ 12న నిరవధిక దీక్ష చేస్తామని, న్యాయం కోసం కోర్టుకు వెళతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 1200 ఎకరాల్లో మూడు పంటలను పండించి 300 మంది రైతులు ఆదాయం పొందేవాళ్లన్నారు. వైసిపి ప్రభుత్వం రిజర్వాయర్ కోసం రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకుందని, ఎకరాకు రూ.12 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని చెప్పి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని తెలిపారు. ప్రస్తుతం అధికార కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 2013 భూ సేకరణ చటం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, తీసుకున్న భూమికి ప్రత్యామ్నాయ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు, ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితుల సంఘం నాయకులు ఆర్ రాజేష్, సి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, ఆర్ లక్ష్మీదేవి, సి కుమారి, ప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ పరమేశ్వర కాటన్ మిల్స్, ప్రొ౹౹ శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం. 6-214, వేలూరు రోడ్డు, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఎపి (ఋణగ్రహీత & తనఖాదారు), **హామీదారులు : 1) శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు,** డి.నెం. 17/బి, డోర్ నెం. 3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురుగా, 1వ లైన్, రాజేంద్రనగర్, గుంటూరు. **2) శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ,** భర్త : శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం. 17/బి, డోర్ నెం. 3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురుగా, 1వ లైన్, రాజేంద్రనగర్, గుంటూరు. **3) శ్రీ కంభంపాటి రవిచంద్ర,** తండ్రి : శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం. ఎఫ్2, 1వ అంతస్తు, కృష్ణ రెసిడెన్సీ, 4/1, విద్యానగర్, గుంటూరు.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ పరమేశ్వర కాటన్ మిల్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 12-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 13-09-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 12-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి :
గుంటూరు, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, వేలూరు రోడ్డు, డోర్ నెం. 6-214, డి.నెం. 179/సి/బి-35-42, వద్ద మొత్తం ప్లింత్ ఏరియా 23387 చ౹౹అ౹౹ల విస్తీర్ణంలోని సెమి అర్బన్ ఇండస్ట్రియల్ ఫర్మ్ ల్యాండ్ అందలి ఫ్యాక్టరీ బిల్డింగ్ మరియు జిన్నింగ్ మిల్‌కి చెందిన ప్లాంట్ & మెషినరీ మొత్తం. **హద్దులు : తూర్పు :** ఎస్.కె. పెదఖాజా మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం :** సర్కారు డొంక, **పడమర :** సాధినేని చంద్రయ్య గారి ఆస్తి, **ఉత్తరం :** వడ్లమూడి రామయ్య గారికి చెందిన ఆస్తి (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 2085/1973, తేది : 02-07-1973)

తేది : 16-04-2025
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ విజయ భార్గవి ఎంటర్‌ప్రైజెస్, డి.నెం. 50-6-4, గాంధీ బొమ్మ ఏరియా, గుణదల, విజయవాడ, ఎపి - 520011. **2) శ్రీమతి భీమిశెట్టి సునీత** (మేనేజింగ్ పార్టనర్) భర్త : తిరుమలశెట్టి వెంకట రవికుమార్, డి.నెం. 7-7-161, మేదర బస్తీ, కొత్తగూడెం పోస్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - 507101. **3) శ్రీ చిట్టూరి బుజ్జిబాబు** (పార్టనర్) ప్లాట్ నెం. 162, ఇ.సి. నగర్, చర్లపల్లి, హైదరాబాద్. **4) శ్రీమతి పాలడుగుల కృష్ణ కుమారి** (పార్టనర్) భర్త : పుల్లారావు, డి.నెం. 7-7-174/1, మేదర బస్తీ, కొత్తగూడెం పోస్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - 507101. **5) శ్రీ సపావత్ రంజిత్ సింగ్ నాయక్** (పార్టనర్), డి.నెం. 21-9-3-25సి/2, పసుపుతోట, మధురానగర్, విజయవాడ - 520011. **6) శ్రీ సింగంశెట్టి కమలాదేవి** (పార్టనర్), డి.నెం. 11-39, పాతపేట, నూజివీడు, కృష్ణా జిల్లా - 521201. **7) శ్రీ పాలడుగుల పుల్లారావు,** డి.నెం. 7-7-174/1, మేదర బస్తీ, కొత్తగూడెం పోస్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - 507101.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ పాలడుగుల పుల్లారావు గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-07-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 01-03-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-07-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి :
శ్రీ పాలడుగుల పుల్లారావు, తండ్రి : సూరయ్య గారి పేరిట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం టౌన్, మేదర బస్తీ, పాత డి.నెం. 7-7-174, డి.నెం. 7-7-174/1 వద్ద 360.00 చ౹౹గ౹౹ల విస్తీర్ణంలోని నివాస భూమి & బిల్డింగ్. ఆస్తికి హద్దులు : తూర్పు : సింగంశెట్టి జ్యోతి గారి ఆస్తి, పడమర : ఇంటర్నల్ రోడ్డు, ఉత్తరం : ఇంటర్నల్ రోడ్డు, దక్షిణం : విక్రేతలకు చెందిన స్థలము (వీరగౌని భాగ్యలక్ష్మి మరియు ఇతరులు)

తేది : 16-04-2025
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

ఆపరేషన్ ...

పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత పకడ్బందీగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసినట్లు సైన్యం ప్రకటించింది. ఈ దాడుల్లో ఎంత మంది ఉగ్రవాదులు మరణించారన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది. అదే సమయంలో మన సైన్యానికి ఎటువంటి నష్టం జరగలేదు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకే)లో, పాకిస్తాన్‌లోనూ ఉగ్రవాద శిబిరాలను, వాటి మౌలిక సదుపాయాలను దెబ్బతీసే లక్ష్యంతో సాయుధ దళాలు ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని వాటిపై కేంద్రీకృతంగా దాడులు చేసినట్లు సైన్యం ప్రకటించింది. దాడుల అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వ విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. పిఓకేలోని 5, పాకిస్తాన్‌లోని 4 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడంతో పాటు, గతంలో పూంచ్‌లో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ పొందిన కోట్లీలోని గుల్పూర్ స్థావరంపై చేసిన దాడి దృశ్యాల వీడియోను కూడా వారు ప్రదర్శించారు. ఇదొక్కటే కాదు. లాహోర్‌కు 40 కి.మీల దూరంలోని మురిద్కేలోని లష్కరే తోయిబాకు చెందిన స్థావరాన్ని కూడా ధ్వంసం చేసినట్లు, ఇక్కడ 26-11 ముంబాయి దాడులకు పాల్పడిన అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ శిక్షణ పొందినట్లు వారు చెప్పారు. మొత్తం 21 స్థావరాలను గుర్తించగా, అందులో తొమ్మిది స్థావరాలను లక్ష్యాలుగా చేసుకుని, విజయవంతంగా దాడులు చేసినట్లు సైన్యం ప్రకటించింది.

ఇరవై ఆరుమంది పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దేశ వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ దాడికి కారకులైన ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుల, మతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా ప్రజానీకం డిమాండ్ చేసింది. ఆ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశం ఉగ్రవాదులు లక్ష్యంగా తీసుకునే అన్ని చర్యలకు మద్దతు ప్రకటించింది. ఉగ్రవాదులపైనా, వారికి సహకరించే వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశానికి హాజరైన అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. తాజాగా 'ఆపరేషన్ సిందూర్'లో ఉగ్రవాదులపైనే గురిపెట్టి లక్షిత దాడులు చేసినట్లు సైన్యం ప్రకటించింది. ఆ కారణంగానే పాకిస్తాన్‌లోని సాధారణ ప్రజానీకానికిగాని, సైన్యానికిగాని ఎటువంటి హాని జరగలేదని వివరించింది.

పహల్గాం ఉగ్రదాడికి ముందే కాశ్మీర్‌లో ఆ తరహా సంఘటనలు చోటుచేసుకునే అవకాశం గురించి నిఘా వర్గాలు హెచ్చరించినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని వార్తా కథనాలు వస్తున్నాయి. ఆ హెచ్చరికల నేపథ్యంలోనే ప్రధాని కాశ్మీర్ పర్యటన రద్దయ్యిందని, అయితే, పహల్గాంలో పర్యాటకుల భద్రతను మాత్రం గాలికొదిలేశారన్నది ఈ కథనాల సారాంశం! వీటిపై వివరణ రాలేదు. మరోవైపు పహల్గాంలో నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదుల ఆచూకీ ఇంతవరకు లభించలేదు. వారిని ప్రాణాలతో అప్పచెప్పేలా పాకిస్తాన్‌పై కేంద్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలి. అంతేకాదు, తమ భూభాగం నుండి ఒక్క ఉగ్రవాద స్థావరానికి కూడా ఆశ్రయమియ్యమన్న హామీని పాకిస్తాన్ ప్రభుత్వం నుండి పొందాలి. పహల్గాం ఉగ్రదాడి తరువాత, దేశ వ్యాప్తంగానూ, అంతర్జాతీయంగానూ లభిస్తున్న మద్దతును ఇందుకోసం కేంద్రం వినియోగించాలి. అంతేకాదు, పహల్గాం ఉగ్రదాడి తరువాత ఒక మతానికి, ప్రాంతానికి చెందిన వారిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్న సంఘటనలు దేశవ్యాప్తంగా చోటుచేసుకున్నాయి. ఈ తరహా దాడులు దేశ సమైక్యతకు తీరని నష్టం చేస్తాయి. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజల ఐక్యతను, దేశ సమైక్యతను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి.

మంచిమాట



పాముల్ని ఆరాధించే కాలం
పోయింది!
దెయ్యాల్ని పూజించే రోజులు
పోయాయి!
రాతి బొమ్మల్ని కొలిచే కాలం ఇక లేదు!
పిల్లల్ని పూజించే రోజులు మనవి!
- గిజూబాయి

సందర్భం

ఫాసిజంపై సాధించిన విజయం

ఆర్. అరుణ్ కుమార్

మే 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఫాసిజంపై సాధించిన విజయం ఎనభయ్యవ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్నారు. 1945వ సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున సోషలిస్టు రష్యాకు చెందిన రెడార్మీ హిట్లర్ ఫాసిస్టు మూకలను నిర్ణయాత్మకంగా ఓడించి బెర్లిన్‌లోని రీచ్‌స్టాగ్ (జర్మనీ పార్లమెంట్ భవనం)పై ఎర్రజెండాను ఎగురవేశాయి. జాత్యహంకారంతో యావత్ ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకోవాలని మొదలుపెట్టిన యుద్ధంలో అనివార్యంగా ఓటమిని చవిచూడనున్నానని ముందుగానే గ్రహించిన నాజీ హిట్లర్ ఏప్రిల్ 30న ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులలో ఫాసిజంపై సాధించిన విజయానికి అత్యంత ప్రాముఖ్యత ఏర్పడింది.

1920వ దశకంలో నెలకొన్న తీవ్ర ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి, రాజ్యాధికారంపై ఆధిపత్యం నిలబెట్టుకోవడానికి పాలక శక్తులు ఫాసిజాన్ని ఆశ్రయించాయి. ప్రపంచవ్యాపంగా అనేక దేశాలలో కార్మికవర్గ పోరాటాలు వెల్లువెత్తి, కమ్యూనిస్టు ఉద్యమాలు ఉధృతంగా పెరుగుతూ వచ్చిన దశాబ్దాల కాలం అది. రష్యాలో 1917లో మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవం విజయవంతం కావడం, సమాజంలో అన్ని రకాల దోపిడీలను నిర్మూలించడంలో గొప్ప ముందంజ వేయడం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ప్రజానీకానికి స్ఫూర్తినిచ్చింది. అధికారం కోల్పోయిన పాత పాలక వర్గాలు రెచ్చగొట్టిన అంతర్యుద్ధాన్ని, చుట్టుముట్టిన సామ్రాజ్యవాద శక్తులను నవజాత రష్యన్ సోషలిస్టు సమాజం విజయవంతంగా ఎదుర్కొని అధిగమించిన తీరును ప్రత్యక్షంగా గమనించారు.

ఈ పరిణామాలతో స్ఫూర్తి పొందిన జర్మనీ, హంగేరీ దేశాలలోని కార్మికవర్గం ఆయా దేశాల్లోని పాలక వర్గాలను అధికారం నుండి కూలదోయడానికి ప్రయత్నించింది. వివిధ కారణాల రీత్యా ఈ తిరుగుబాట్లు విఫలం అయ్యాయి. కానీ పాలక బూర్జువా వర్గం ఈ పరిణామాలతో అప్రమత్తం అయ్యింది. ఆర్థిక సంక్షోభ కాలంలో కార్మిక వర్గానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీలు అధికారం చేజిక్కించుకోకుండా చూడడానికి పాలక శక్తులు రకరకాల ఫాసిస్టు ఎత్తుగడలను అవలంబించాయి. ఇటలీలో ముస్సోలిని, జర్మనీలో హిట్లర్, జపాన్‌లో హిరోహితోలు ఫాసిస్టు శక్తులకు ప్రాతినిధ్యం వహించారు.

ఆయా దేశాల్లో ఫాసిజం తలెత్తడానికి దేశీయ బూర్జువా వర్గంతో పాటు ఇంగ్లాండ్, అమెరికా, ఫ్రాన్స్ వంటి పెట్టుబడిదారీ దేశాల్లోని బూర్జువావర్గం కూడా ఎంతగానో తోడ్పడింది. ఫోర్డ్, రాక్‌ఫెల్లర్, కోకోకోలా వంటి బడా పారిశ్రామిక సంస్థలు ఫాసిజం అభివృద్ధి చెందడానికి బహిరంగంగానే తోడ్పాటునిచ్చాయి. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకునే ఫాసిజం అంటే 'కార్మికవర్గ విప్లవాలకు బెదిరి ఫైనాన్స్ పెట్టుబడి బాహాటంగా ఉగ్రవాద నియంతృత్వానికి పాల్పడడం' అని కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నాయకుడు, ఫాసిస్టు వ్యతిరేక యోధుడు అయిన జార్జి డిమిట్రోవ్ నిర్వచించాడు.

హిట్లర్ జర్మనీని పున: సైనికీకరించడం గురించి మొదట్లో పెట్టుబడిదారీ దేశాల్లోని బూర్జువావర్గం ఆందోళన పడలేదు. ఈ భూమ్మీద నుండి కమ్యూనిజాన్ని తుడిచిపెడతాను అన్న హిట్లర్ లక్ష్య ప్రకటనను విశ్వసించారు. వాళ్ళు కోరుకునేది కూడా అదే. నాడు బ్రిటన్ ప్రధానిగా ఉన్న విన్‌స్టన్ చర్చిల్ కమ్యూనిజం పట్ల తనకు ఉన్న తీవ్ర విద్వేషాన్ని ఎన్నడూ దాచిపెట్టుకోలేదు. కమ్యూనిస్టు రష్యాను హిట్లర్ ఓడించి తీరతాడని ఈ పెట్టుబడిదారీ దేశాలు గట్టిగా నమ్మాయి. ఈ గుడ్డి నమ్మకంతోనే హిట్లర్ యూరప్ దేశాల మీద యుద్ధానికి దిగినప్పుడు అతన్ని నిలవరించడానికి ప్రయత్నించలేదు. హిట్లర్ ఫాసిజాన్ని తిప్పికొట్టడానికి 'ఫ్రంట్' కడదాం రమ్మని స్టాలిన్ ప్రతిపాదించినపుడు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ దేశాలు గట్టిగా తిరస్కరించాయి.

హిట్లర్ తన సైన్యాన్ని ఫ్రాన్స్ మీదకు నడిపించి ఆ దేశాన్ని ఓడించి, బ్రిటన్‌ను బెదిరించిన తరువాత ఆ దేశాలు కళ్లు తెరిచాయి, హిట్లర్ ప్రమాదాన్ని గ్రహించాయి. అయినా 'ఫాసిజానికి వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం' అని స్టాలిన్ పదేపదే చేసిన ప్రతిపాదనలను నిర్లక్ష్యం చేశాయి. సోషలిస్టు రష్యాను హిట్లర్ ఓడించి తీరతాడన్న ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఆశలతోనే ఫాసిజంపై రెండవ దిక్కు నుంచి సాగించాల్సిన యుద్ధాన్ని అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలు రెండేళ్లు ఆలస్యంగా మొదలుపెట్టాయి.

ఇన్ని ఆటంకాల మధ్యన హిట్లర్ నాజీ సైన్యాన్ని ఎదుర్కొని, ఫాసిజాన్ని మట్టి కరిపించడంలో సోషలిస్టు రష్యా కీలక పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో 2 కోట్ల మంది రష్యన్లు అసువులు బాశారు. 30 లక్షల మంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులు యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. దేశీయ పరిశ్రమలు, వ్యవసాయం ఘోరంగా దెబ్బతినిపోయాయి. ఇళ్లు, స్కూళ్లు, ఆసుపత్రులు తదితర మౌలిక వసతులు శిథిలాల గుట్టలుగా మారాయి. స్టాలిన్ గ్రాడ్, లెనిన్ గ్రాడ్, కురుస్క్ ప్రాంతాలలో జర్మన్ ఫాసిస్టు మూకలను ఎదుర్కొని తిప్పికొట్టడంలో అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించారు. మాతృ దేశానికి చెందిన ప్రతి అంగుళం భూభాగాన్ని నిలబెట్టుకోవడానికి సోవియట్ సైన్యాలు భీకర పోరాటం సాగించాయి. రెడార్మీ సాధించిన ఈ విజయాలు చూశాక అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలకు హిట్లర్‌ను ఓడించవచ్చన్న నమ్మకం కలిగింది. హిట్లర్ సైన్యాన్ని సోవియట్ భూభాగం నుంచి నిర్ణయాత్మకంగా, విజయవంతంగా వెనక్కి తిప్పికొట్టడం మొదలవడం చూసి అప్పుడు పై మూడు దేశాలు జర్మనీ మీద రెండవ దిక్కు నుంచి దాడులు మొదలుపెట్టాయి.

సోవియట్ రెడార్మీ కేవలం తమ భూభాగం నుంచి నాజీ సైన్యాన్ని తిప్పికొట్టడంతో సరిపెట్టుకోకుండా కమ్యూనిస్టు అంతర్జాతీయ స్ఫూర్తితో జర్మనీ రాజధాని బెర్లిన్ వైపుగా దూసుకుపోతూ అంతకు ముందు హిట్లర్ పాదాక్రాంతం చేసుకున్న యూరప్ దేశాల భూభాగాలను ఒకటొకటిగా విముక్తం చేశాయి.

ఈ క్రమంలో ఫాసిస్టు ఆక్రమిత దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలు వీరోచిత పాత్ర పోషించాయి. ఆయా దేశాల్లో ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ప్రతిఘటనా పోరాటాలు పెంపొందించడానికి, గెరిల్లా దాడులు నిర్వహించడానికి కృషి చేశాయి. అత్యంత ధైర్య సాహసాలతో సాగిన ఈ కృషికి విస్తృతమైన మన్నన లభించింది. హిట్లర్ ఓటమి చవిచూశాక నాజీ సైన్యం ఆక్రమించుకున్న అనేక దేశాల్లోని ప్రజానీకం కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసుకొని తమ తమ దేశాలను సోషలిస్టు పంథా వైపు నడిపించే కృషి చేపట్టాయి. ఈ క్రమంలోనే అనేక తూర్పు యూరప్ దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా అవతరించాయి. ఫ్రాన్స్, స్పెయిన్ వంటి పశ్చిమ యూరప్ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు గణనీయమైన రాజకీయ శక్తిగా ఎదిగాయి.

కమ్యూనిజం ప్రాభవాన్ని, సోషలిజం విస్తరణలను దృష్టిలో ఉంచుకుని బూర్జువావర్గం ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా యూరప్ పున:నిర్మాణానికి ఒక 'మాస్టర్ ప్లాన్' రూపొందించింది. పెట్టుబడిదారీ దేశాలు కూడా ఈ కాలంలోనే అనేక సామాజిక సంక్షేమ పథకాల అమలుకు పూనుకున్నాయి. 'సంక్షేమ రాజ్యా'ల భావన ఉనికిలోకి వచ్చింది. ఫాసిజాన్ని నిర్ణయాత్మకంగా ఓడించడంలో సోవియట్ సోషలిస్టు రష్యా, రెడార్మీ నిర్వహించిన మహత్తర పాత్రను తుడిచిపెట్టేదానికి పెట్టుబడిదారీ వర్గాలు శతథా ప్రయత్నించి విఫలమయ్యాయి. చరిత్రను వక్రీకరించడానికి సాంస్కృతిక రంగాన్ని ఒక సాధనంగా వాడుకున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం మీద హాలీవుడ్ నిర్మించిన సినిమాలు ఇందుకు ఒక ఉదాహరణ. ఈ యుద్ధంలో అమెరికా, బ్రిటన్‌లు పోషించిన పాత్రను ఎక్కువ చేసి చూపిస్తూ, రెడార్మీ నిర్ణయాత్మక పాత్రను కావాలనే తక్కువ చేసి చూపడమో లేదా పూర్తిగా విస్మరించడమో చేశాయి.

సోషలిజానికి ఎందురుదెబ్బ తగిలి సోవియట్ సోషలిస్టు రష్యా విచ్ఛిన్నమైపోయాక చరిత్రను తిరగ రాసే ప్రయత్నాలు మరింత ఊపందుకున్నాయి. తూర్పు యూరప్ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలపైనే కాదు. ఎర్రజెండా, సుత్తీ కొడవలి వంటి చిహ్నాలపై కూడా నిషేధం విధించారు. ఫాసిజాన్ని చావు దెబ్బ తీయడంలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన కమ్యూనిస్టు పార్టీలను అప్రతిష్ట పాల్జెయ్యడానికి చారిత్రక నవలల పేరిట టన్నుల కొద్దీ పుస్తకాలు ప్రచురించారు. పాఠ్య పుస్తకాలను తిరగరాశారు. కానీ చరిత్రగా మారిపోయిన సంఘటనలను చెరిపివెయ్యడం సాధ్యం కాదనే వాస్తవాన్ని వీళ్లు విస్మరించారు.

ఫాసిజంపై సాధించిన విజయం 80వ వార్షికోత్సవాన్ని ఈ ఏడాది అత్యంత ఘనంగా నిర్వహించాలని రష్యా నిర్ణయించింది. ప్రస్తుత రష్యా అధ్యక్షుడు పుతిన్ కమ్యూనిస్టు కాదు. ఇంకా చెప్పాలంటే కమ్యూనిజాన్ని, కమ్యూనిస్టు పార్టీని, మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవానికి సారథ్యం వహించిన లెనిన్‌ను పదేపదే విమర్శించిన వ్యక్తి. అయిప్పటికీ ఈ వార్షికోత్సవంలో రెడార్మీ చిహ్నాలను, స్టాలిన్ చిత్రపటాలను అనివార్యంగా వాడుకుంటున్నాడు. మాస్కో నగరంలో మరోసారి ఎర్రజెండాలు రెపరెపలాడుతున్నాయి. రెడార్మీ నిర్వహించిన శ్లాఘనీయమైన పాత్రకు సంబంధించిన చిత్రాలు రహదారుల కూడళ్ళు, షాపుల ముందు ప్రదర్శించబడుతున్నాయి. నాజీ జర్మనీ పార్లమెంట్ భవనం రీచ్ స్టాగ్ మీద రెడార్మీ సైనికుడు ఎర్రజెండా ఎగురవేసిన ధీరోదాత్త చిత్రపటాన్ని చాలా మంది ప్రదర్శిస్తున్నారు.

ఫాసిస్టు వ్యతిరేక యుద్ధంలో సోవియట్ ప్రజానీకం చేసిన త్యాగాలను, రెడార్మీ ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలకు చెందిన ఘట్టాలను మాస్కోలోని విక్టరీ మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచారు. ఈ చిత్రాలు అధికారికంగా స్టాలిన్, ఎర్రజెండా, సుత్తీ కొడవలి చిహ్నాలను ప్రతిబింబిస్తున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిజాన్ని నిర్ణయాత్మకంగా ఓడించడంలో సోవియట్ పోషించిన అసమాన పాత్ర గురించి తెలుసుకోవడానికి ప్రజలు-ముఖ్యంగా యువతరం ఈ మ్యూజియంను విశేషంగా సందర్శిస్తున్నారు. చరిత్ర పుటల నుండి రెడార్మీ నిర్వహించిన విరోచిత పాత్రను తుడిచి పెట్టడం సాధ్యం కాదనడానికి ఇదే నిదర్శనం.

ఈ 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ రష్యన్ ఫెడరేషన్ (సి.పి.ఆర్.ఎఫ్) ఏప్రిల్ 21 నుండి 25 వరకు ఫాసిస్టు వ్యతిరేక అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. 91 దేశాల నుండి 164 పార్టీలకు చెందిన ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. సి.పి.ఆర్.ఎఫ్ అధ్యక్షుడు గెన్నడీ జుగనోవ్ ఈ సదస్సును ప్రారంభిస్తూ ఫాసిజాన్ని ఓడించడంలో రెడార్మీ పోషించిన ప్రతిష్టాత్మక పాత్రను, రెడార్మీ చేసిన అసమాన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. చైనా, క్యూబా దేశాల కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు కూడా ఈ ప్రారంభ సభను ఉద్దేశించి ప్రసంగించారు.

తదనంతరం, ప్రపంచం ఇవాళ ఎదుర్కొంటున్న ఫాసిస్టు ప్రమాదానికి సంబంధించిన వివిధ ధోరణులపై మూడు ప్లీనరీ సదస్సులు సమాంతరంగా జరిగాయి. పెరిగిపోతున్న ఫాసిస్టు ప్రమాదం, తీవ్రమవుతున్న సామ్రాజ్యవాద దురాక్రమణల గురించి దాదాపు 60 పార్టీలు అభిప్రాయాలు వెల్లడిస్తూ పత్రాలు సమర్పించాయి. ఈ సదస్సుకు హాజరయిన ప్రతినిధులందరూ గాజా, పాలస్తీనా ప్రాంతాలపై ఇజ్రాయిల్ దురాక్రమణను, ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, ఆర్థిక సహకారం అందించడం ద్వారా మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్న అమెరికా వైఖరిని ముక్త కంఠంతో విమర్శించారు. తూర్పు జెరూసలేం రాజధానిగా 1967కి ముందున్న సరిహద్దులతో స్వతంత్ర పాలస్తీనా సార్వభౌమ దేశాన్ని ఏర్పాటు చెయ్యాలని ప్రతినిధులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. దీర్ఘకాలంగా ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కొంటున్న క్యూబా దేశానికి సంఘీభావం ప్రకటించారు.

ప్రపంచ వ్యాప్తంగా ఫాసిస్టు ధోరణులు పెచ్చరిల్లడానికి దోహదం చేసే పరిస్థితులకు దారితీస్తున్న నయా ఉదారవాద విధానాల ప్రమాదాలను గురించి సదస్సు ఎత్తి చూపింది. ఈ సదస్సుకు హాజరయిన కమ్యూనిస్టు పార్టీలు... సామ్రాజ్యవాదానికి, నయా ఉదారవాద విధానాలకు, పాలక శక్తులు అనుసరిస్తున్న విద్వేష, విభజిత రాజకీయాలకు వ్యతిరేకంగా తమ తమ దేశాల్లో పోరాటం కొనసాగిస్తామని పునరుద్ఘాటించాయి.

ప్రజల మధ్య ఐక్యతను నెలకొల్పడం ద్వారా మాత్రమే ఫాసిజాన్ని ఓడించగలమని చరిత్ర మనకు తెలియచెబుతుంది. ఫాసిజం దాడులను తిప్పికొట్టడానికి కార్మికవర్గం, కష్టజీవుల ఐక్యత పునాదిగా సమాజంలోని వివిధ తరగతుల ప్రజానీకాన్ని విశాల ప్రాతిపదికన సమీకరించడమే మార్గం.

(వ్యాసకర్త సి.పి.ఐ(యం) పొలిట్‌బ్యూరో సభ్యులు)

సోవియట్ రెడార్మీ కేవలం తమ భూభాగం నుంచి నాజీ సైన్యాన్ని తిప్పికొట్టడంతో సరిపెట్టుకోకుండా కమ్యూనిస్టు అంతర్జాతీయ స్ఫూర్తితో జర్మనీ రాజధాని బెర్లిన్ వైపుగా దూసుకుపోతూ అంతకు ముందు హిట్లర్ పాదాక్రాంతం చేసుకున్న యూరప్ దేశాల భూభాగాలను ఒకటొకటిగా విముక్తం చేశాయి. ఈ క్రమంలో ఫాసిస్టు ఆక్రమిత దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలు వీరోచిత పాత్ర పోషించాయి. ఆయా దేశాల్లో ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ప్రతిఘటనా పోరాటాలు పెంపొందించడానికి, గెరిల్లా దాడులు నిర్వహించడానికి కృషి చేశాయి. అత్యంత ధైర్య సాహసాలతో సాగిన ఈ కృషికి విస్తృతమైన మన్నన లభించింది. హిట్లర్ ఓటమి చవిచూశాక నాజీ సైన్యం ఆక్రమించుకున్న అనేక దేశాల్లోని ప్రజానీకం కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసుకొని తమ తమ దేశాలను సోషలిస్టు పంథా వైపు నడిపించే కృషి చేపట్టాయి. ఈ క్రమంలోనే అనేక తూర్పు యూరప్ దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా అవతరించాయి.

మే తొమ్మిదిన 80వ వార్షికోత్సవం

జనవాక్యం

ప్రాథమిక విద్య బలోపేతానికి...

రాష్ట్రంలో గత ప్రభుత్వం 117 జీవో తీసుకువచ్చి ఆరు రకాల పాఠశాలలను ఏర్పాటు చేసింది. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు 117 జీఓ రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో ప్రస్తుత ప్రభుత్వం 117లో మార్పులు తెస్తామంటూ తొమ్మిది రకాల పాఠశాలలను ఏర్పాటు చేయడానికి పూనుకొన్నది. ఈ మార్పుల్లో భాగంగా పాఠశాలకు ఒక్కొక్క రకం విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని ప్రకటించింది. దీంతో మళ్లీ ఉపాధ్యాయుల నుంచి ముఖ్యంగా సెకండరీ గ్రేడ్ టీచర్ల నుంచి, ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యతిరేకత ఎదురవుతున్నది. ప్రస్తుత ప్రభుత్వం దీన్ని సరిదిద్దాలి. ప్రాథమిక పాఠశాల అంటే ఒకటి నుండి ఐదు తరగతులు మోడల్ ప్రాథమిక పాఠశాల లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాలగా కొనసాగించాలి. ఫౌండేషన్ స్కూళ్ల వల్ల, హైస్కూళ్లలో ప్రాథమిక తరగతులను మళ్లించడం వల్ల ప్రాథమిక విద్య మనుగడ సాధించడం కష్టతరమవుతోంది. కాబట్టి హైస్కూళ్ళలో ప్రాథమిక తరగతులు లేకుండా చూడాలి. ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక విద్యను అనుసంధానం చేయాలి. ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరు ఏడు తరగతులు ఉన్న చోట నాలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మరియు 6,7,8 తరగతులు ఉన్న చోట 6 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను జీవో 55 ప్రకారం కొనసాగించాలి. ప్రతి తరగతికి ప్రాథమిక పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలు లేకుండా చూడాలి. విద్యార్థుల సంఖ్య 20 లోపు ఉన్నపుడు విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో ఇద్దరు టీచర్లను నియమించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా.

ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ వద్దు

కె. శ్రీనివాస్

ఆయిల్ పామ్ విస్తీర్ణంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన ఉన్నది. రాష్ట్రంలో 5 లక్షల 66 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు ఉన్నది. దాదాపు లక్ష 80 వేల మంది ఆయిల్ పామ్ రైతులు ఉన్నారు. దాదాపు 20 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నది. ఈ గెలలను క్రషింగ్ చేస్తే 3.31 లక్షల టన్నుల ముడి పామోలిన్ ఉత్పత్తి అవుతున్నది. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఏపీ ఆయిల్ ఫెడ్, తెలంగాణ ఆయిల్ ఫెడ్ గా ఏర్పడ్డాయి. అశ్వారావుపేటలోని ఆయిల్ ఫెడ్ కర్మాగారం తెలంగాణ పరిధిలోకి, పెదవేగిలోని ఆయిల్ ఫెడ్ కర్మాగారం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వచ్చాయి.

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉన్నా అందుకు తగిన విధంగా ఆయిల్ ఫెడ్ కర్మాగారాల నిర్మాణం లేకపోవడం వలన ప్రైవేటు ఫ్యాక్టరీల యాజమాన్యాలు రైతులను నిలువునా దోచుకుంటున్నాయి. అనేక సందర్భాల్లో మోసం చేస్తున్నాయి. ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు.

పైగా ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ఏపీ ఆయిల్ ఫెడ్ పెదవేగి కర్మగారాన్ని 4పి పేరుతో ప్రైవేటీకరించే ప్రయత్నాలు చేస్తోంది. ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేట్ పరం చేస్తే, ప్రైవేటు కంపెనీలు చెప్పిన ధరే రైతులకు దక్కుతుంది.

పెదవేగిలో పాత కర్మాగారం స్థానంలో కొత్త ఆయిల్ పామ్ కర్మాగారం నిర్మించాలంటే రూ.200 కోట్లు నిధులు అవసరం. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అండ్ ఆయిల్ పామ్ (ఎన్.ఎమ్.ఇ.ఓ.ఓ.పి)లో వేల కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయి. ఆయిల్ ఫెడ్ కొత్త యూనిట్ నిర్మాణానికి ఆ నిధుల నుంచి ఆర్థిక సాయం అందించమని రాష్ట్ర ప్రభుత్వం కోరితే కేంద్రం ఇవ్వకుండా ఉంటుందా? అందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం బాధాకరం.

ఇకపోతే ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయం కావాలంటే ఏపీ ఆయిల్ ఫెడ్ కర్మాగారంలోని ఓ.ఇ.ఆర్ ప్రామాణికంగా ఉంది. ఇక్కడ ఓ.ఇ.ఆర్ తక్కువగా ఉండటం వల్ల దేశంలోని మిగిలిన ఆయిల్ పామ్ రైతులకు నష్టం జరుగుతోంది.

ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఏపీ ఆయిల్ ఫెడ్ నూతన టెక్నాలజీతో కొత్త కర్మాగారం నెలకొల్పి తెలంగాణ కన్నా ఎక్కువ ఓ.ఇ.ఆర్ ను సాధించి ఆయిల్ పామ్ రైతులకు మేలు చేయవలసిన అవసరం వుంది. దీనివల్ల ఆయిల్ పామ్ రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ఆయిల్ పామ్ సాగు పెరిగి దేశానికి విలువైన విదేశీ మారక ద్రవ్యం మిగులుతుంది.

తెలంగాణ కన్నా అతి తక్కువ ఓ.ఇ.ఆర్ వస్తున్న ఏపీ ఆయిల్ ఫెడ్ లాభాల్లో ఉంటే, అత్యంత ఆధునిక టెక్నాలజీ ఉన్న ప్రైవేట్ కంపెనీలకు ఎంత లాభాలు వస్తున్నాయో మనం ఊహించవచ్చు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేయటం కోసం ప్రస్తుతం వున్న రెండు ఆయిల్ ఫెడ్ యూనిట్లను కాక మరో కొత్త యూనిట్‌ను నిర్మిస్తోంది. మన రాష్ట్రంలో ఎప్పుడో 32 ఏళ్ల క్రితం నిర్మించిన పాత కర్మాగారం స్థానంలో కొత్త కర్మాగారాన్ని నెలకొల్పి రైతులకు న్యాయం చేయాలి. 2023లో అప్పటి ఏపీ ఆయిల్ ఫెడ్ యమ్.డి, కొత్త యూనిట్ నెలకొల్పటానికి నిధులు ఇవ్వమని కోరుతూ కేంద్రానికి లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వం టన్ను ఆయిల్ పామ్ గెలలకు రూ.20,410 ధర నిర్ణయించింది. ఇప్పటివరకు ఎ.పి లో ధర నిర్ణయం కాలేదు. ఇటీవల అశ్వారావుపేటలో మన ఆయిల్ పామ్ గెలలు మిల్లింగ్ చేయగా వచ్చిన 19.36 శాతం ఓ.ఇ.ఆర్ ప్రకారం మన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయిల్ పామ్ గెలలకు ధర నిర్ణయించాల్సిన అవసరం ఉంది.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 19.36 శాతం ఓ.ఇ.ఆర్ ప్రకారం ధర నిర్ణయిస్తూ జీవో జారీ చేయాలి. ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయం జరగాలంటే శాశ్వత పరిష్కారంగా ఏపీ ఆయిల్ ఫెడ్ పెదవేగి ఫ్యాక్టరీ స్థానంలో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణం జరగాలి. అందుకు ప్రభుత్వాలు నిధులు కేటాయించి నూతన టెక్నాలజీతో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి. ఏపీ ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలనే రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనను విరమించుకోవాలి. వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని ఒకవైపు ప్రచారం చేస్తూ మరోవైపు దిగుమతులకు ప్రాధాన్యత ఇచ్చి వంట నూనెల పంటల సాగు చేస్తున్న రైతులను నిర్లక్ష్యం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ వంటి పంటలు సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టాలి. పెదవేగి ఏపీ ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ చేయాలనుకుంటే ప్రతిఘటన తప్పదు.

/వ్యాసకర్త ఎ.పి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి,
సెల్ :94900 98574/

"ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 19.36 శాతం ఓ.ఇ.ఆర్ ప్రకారం ధర నిర్ణయిస్తూ జీవో జారీ చేయాలి. ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయం జరగాలంటే శాశ్వత పరిష్కారంగా ఏపీ ఆయిల్ ఫెడ్ పెదవేగి ఫ్యాక్టరీ స్థానంలో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణం జరగాలి. అందుకు ప్రభుత్వాలు నిధులు కేటాయించి నూతన టెక్నాలజీతో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి. ఏపీ ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలనే రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనను విరమించుకోవాలి."

కవిత్వం

ఎన్నాళ్ళమ్మా ....

నాడేమో 'ఉరి' దాడి
నిన్నేమో పుల్వామా
నేడేమో పహల్గాం
భరత మాత
శాంతి సహనానికి
పరీక్షలుగా
మారుతూంటే
జననీ జన్మ భూమిశ్చా
అన్య మతాలు పుట్టిన నా దేశంలో
మతం పేరుతో
మరణకాండ సృష్టిస్తుంటే
ఎన్నాళ్ళీ వేదన
అస్సహాయుల రోదన
ఆ సేతు హిమాచల
సస్యశ్యామల జీవధాత్రి
రుధిర దారులతో
రుద్రభూమిని తలపిస్తుంటే
77 ఏళ్ల స్వతంత్ర భారతావని
నా స్వతంత్రం ఎక్కడ అని
వెతుకుతుంటే
మీ మంచితనంతో
మీరేం సాధించారని
మన మంచితనం కూడా
మనల్ని ప్రశ్నిస్తుంటే
ఎన్నాళ్లమ్మా....
ఎన్నేళ్ళమ్మా ...
శోకాల ఈ చీకటి?

- వలేటి ఝాన్సీ రాణి,
గంగవరం.

మీ వ్యాసాలను
పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

అతిథి కార్మికుల ఆశా'జ్యోతి'

- వలస కార్మికుల పిల్లల చదువులకు ప్రత్యేక పథకం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి పినరయి విజయన్

తిరువనంతపురం : వలస కార్మికులను అతిథి కార్మికులుగా గౌరవించి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న కేరళలోని వామపక్ష ప్రభుత్వం మరో వినూత్న పథకాన్ని ప్రారంభించింది. వలసొచ్చిన కార్మికుల పిల్లల చదువులు యథావిధిగా కొనసాగించేందుకు, ఏ ఆటంకాలు లేకుండా చూసేందుకు 'జ్యోతి' అనే కొత్త పథకాన్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగిస్తూ వలస కార్మికులు ఎనలేని సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం కేరళలో వివిధ రంగాల్లో 35 లక్షల మంది అతిథి కార్మికులు ఉన్నారని ఆయన తెలిపారు. వీరిలో ఎక్కువ మంది కుటుంబాలతో జీవిస్తున్నారని, వీరి పిల్లల బంగారు భవిష్యత్ కోసమే తమ ప్రభుత్వం 'జ్యోతి' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అతిథి కార్మికుల చిన్నారులకు విద్యను అందించడం బృహత్తర బాధ్యతగా తమ ప్రభుత్వం భావిస్తోందని ఆయన చెప్పారు. 'జ్యోతి' పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు...మూడు నుంచి ఆరేళ్ల వయస్సు గల అతిథి కార్మికుల పిల్లలందర్నీ అంగన్‌వాడీలకు తీసుకురావడం, ఆరు ఏళ్ల వయస్సు పూర్తి చేసిన వారిని పాఠశాలలకు తీసుకురావడం, అలాగే సాంస్కృతిక-విద్యా వికాసానికి కృషి చేయడం అని ముఖ్యమంత్రి వివరించారు. కేరళ పురోభివృద్ధిలో అతిథి కార్మికుల సేవలు ఎనలేనివని, వారి కోసం తమ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తోందని విజయన్ చెప్పారు. కేరళ అభివృద్ధికి తమ శ్రమ ద్వారా శక్తినిచ్చే అతిథి కార్మికుల సంక్షేమం, అభ్యున్నతికి 'జ్యోతి' పథకం సహాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు వాస్తవాలే !

- దర్యాప్తు కమిటీ నివేదిక
- వివరణ కోరిన సిజెఐ

న్యూఢిల్లీ : అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన ఆరోపణలు వాస్తవాలేనని సుప్రీం కోర్టు నియమించిన దర్యాప్తు కమిటీ తన విచారణ నివేదికలో నిర్ధారించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నివేదికలోని కీలకమైన నిర్ధారణల దృష్ట్యా న్యాయమూర్తి పదవి నుండి తప్పుకోవాల్సిందిగా భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కోరినట్లు తెలిసింది. దర్యాప్తు కమిటీ నివేదికను జస్టిస్ వర్మకు సిజెఐ పంపించారు. సహజ న్యాయ సూత్రం ఆధారంగా సమాధానం ఇవ్వాల్సిందిగా కోరారని ఆ వర్గాలు తెలిపాయి. పంజాబ్-హర్యానా హైకోర్టు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ షీల్ నాగు, జి.ఎస్.సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్‌లతో కూడిన త్రిసభ్య కమిటీ నివేదికను సిజెఐకి అందచేసింది. మే 3న దీన్ని ఖరారు చేశారు. 50 మందికి పైగా వ్యక్తుల స్టేట్‌మెంట్లను, సాక్ష్యాధారాలను దర్యాప్తు కమిటీ విశ్లేషించింది. వీరిలో ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజయ్ అరోరా, ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ చీఫ్‌లు కూడా వున్నారు. మార్చి 14న రాత్రి 11.35 గంటలకు అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో వర్మ అధికార నివాసంలోని స్టోర్‌రూమ్‌లో పెద్ద మొత్తంలో నగదు కట్టలు వున్నాయని వచ్చిన ఆరోపణలను ధృవీకరించేందుకు స్పష్టమైన సాక్ష్యాధారాలు వున్నాయని కమిటీ కనుగొంది. కాగా ఈ నెల 13న పదవీ విరమణ చేయనున్న సిజెఐ ఖన్నా ఈ అంశాన్ని పరిష్కరించే అవకాశం వుంది. సీనియర్ కొలీజియం సభ్యులతో ఆయన ఈ నివేదికను అంతకుముందే చర్చించినట్లు తెలిసిందని ఆ వర్గాలు తెలిపాయి. జస్టిస్ వర్మ ఇంట్లో పెద్ద ఎత్తున నగదు కట్టలు దొరికిన నేపథ్యంలో ఈ విషయమై పెద్ద వివాదం రేగడంతో పలు చర్యలు తీసుకున్నారు. త్రిసభ్య విచారణ కమిటీని వేయడం, ఢిల్లీ హైకోర్టులో జస్టిస్ వర్మ నుండి జ్యుడీషియల్ కార్యకలాపాలను తొలగించడం, తర్వాత ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడం వంటి పలు పరిణామాలు సంభవించాయి. అలహాబాద్ హైకోర్టులో ఎలాంటి జ్యుడీషియల్ కార్యకలాపాలు వర్మకు అప్పగించరాదని మార్చి 28న సుప్రీం కోర్టు అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కోరింది.

మంత్రాలయం ఘటనపై సమగ్ర విచారణ

- డిప్యూటీ సిఎం పవన్ ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కర్నూలు జిల్లా మంత్రాలయంలోని రాఘవేంద్ర కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ కూలిన ఘటనపై విచారణ చేపట్టాలని ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. సంఘటనకు సంబంధించిన సమాచారాన్ని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ, ప్రమాద సమయంలో పరిసరాల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నిర్మాణం నాణ్యతా ప్రమాణాలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కోరారు. బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుల నాణ్యతను పరిశీలించి సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు.

21 విమానాశ్రయాలు మూసివేత

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ప్రధానంగా ఉత్తర, వాయువ్య ప్రాంతాల్లోని 21 విమానాశ్రయాలను ఈ నెల 9 వరకూ మూసివేస్తూ కేంద్ర పౌర విమానయాన శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 9 రాత్రి 11:59 గంటల వరకూ వీటిని మూసివేయాలని పేర్కొన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని జమ్ము, శ్రీనగర్, లేహ్‌లోని విమానాశ్రయాలు, పంజాబ్‌లోని అమృత్‌సగర్, చండీగఢ్ విమానాశ్రయాలు, హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల, రాజస్థాన్‌లోని జోథ్‌పూర్, బికనీర్, కిషన్‌గఢ్ విమానాశ్రయాలు, గుజరాత్‌లోని భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని హిండన్, మధ్యప్రదేశ్‌లోని గ్వాలియార్ విమానాశ్రయాలు ఉన్నాయి. వీటి మూసివేయడంతో విమానయాన సంస్థలు భారీ సంఖ్యలో సర్వీసులను రద్దు చేశాయి. ఈ నెల 10 వరకూ 165 పైగా సర్వీసులను రద్దు చేసినట్లు ఇండిగో తెలిపింది. అలాగే పలు సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా, స్పైస్‌జెట్ సంస్థలు కూడా తెలిపాయి. కాగా, అమెరికా, ఇంగ్లండ్ వంటి దేశాలకు చెందిన విమానయాన సంస్థలు మంగళవారం రాత్రి నుంచే భారత్‌కు కొన్ని సర్వీసులను రద్దు చేశాయి. లేదా దారి మళ్లించాయి.

శ్రీలక్ష్మికి సుప్రీంలో ఎదురుదెబ్బ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులోఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మికి విముక్తి కల్పిస్తూ 2022లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం ధర్మాసనం బుధవారం కొట్టివేసింది. ప్రతివాదుల వాదనలను పరిగణలోకి తీసుకోకుండా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్న సిబిఐ వాదనతో సుప్రీం కోర్టు ఏకీభవించింది. మళ్లీ శ్రీలక్ష్మి కేసును తాజాగా విచారించాలని, మూడు నెలల్లోగా విచారణను ముగించాలని తెలంగాణ హైకోర్టుకు ఆదేశాలు జారీ చేసింది. ఓబులాపురం మైనింగ్ కేసులో నిందితురాలిగా శ్రీలక్ష్మి అరెస్ట్ అయి కొంత కాలం జైలులో కూడా ఉన్నారు. అయితే ఈ కేసులో శ్రీలక్ష్మిపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసి డిశ్చార్జ్ చేసింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

రఘురామ కేసులో డాక్టర్ ప్రభావతికి సుప్రీంలో ఊరట

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కేసులో డాక్టర్ ప్రభావతికి భారీ ఊరట లభించింది. ఆమెకు పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చింది. కస్టోడియల్ టార్చర్‌లో ఎలాంటి గాయాలు లేవని నివేదిక ఇచ్చిన అప్పటి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను బుధవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తుల జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అయితే ఈ కేసులో ఇప్పటికే ఆమెకు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు, ఇప్పుడు పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేసింది. అయితే అవసరమనుకుంటే దర్యాప్తునకు సహకరించాలని సూచించింది.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: # 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్డు, హరిహర్ మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007. ఫోన్ నం.0863-2333064. మొబైల్: 7625079146
ఇ-మెయిల్: guntur@canfinhomes.com (CIN: L85110KA1987PLC008699)

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (నెం.54 యొక్క 2002) లోని సెక్షన్ 13(2) క్రింద

వీరికి: 1. ఋణగ్రహీత: శ్రీ అందె మనోహర్, డోర్ నం.8-13-17, 10వ లేన్, నెహ్రూనగర్, కొత్తపేట, గుంటూరు-522001. **2. సహ-ఋణగ్రహీత: శ్రీమతి అందె లక్ష్మి,** డోర్ నం.8-13-17, 10వ లేన్, నెహ్రూనగర్, కొత్తపేట, గుంటూరు-522001. **3. హామీదారు: ఎ.ఎస్.ఎస్.ఎన్. భాస్కర రావు,** డోర్ నం.12-7-94, 2వ లేన్, గణేశ్వర రావు వీధి, కొత్తపేట, గుంటూరు-522001.

దిగువ తెలిపిన, నం.1నకు చెందిన ఆస్తి/లు తనఖా ఉంచి, నం.1 & 2 లు అయిన మీరు మా శాఖ నుండి స్థలం కొనుగోలు కొరకు ఋణంను పొందినారు. **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి మీరు తేది: **02-05-2025** నాటికి **రూ.9,56,991/- (తొమ్మిది లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)**లు బకాయి అయినారు మరియు తదుపరి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.

తనఖాపెట్టిన ఆస్తి యొక్క షెడ్యూలు: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, యనమాదల గ్రామ పంచాయతీ, యనమాదల గ్రామం, ప్రత్తిపాడు సబ్-జిల్లా పరిధిలోనిమొత్తం విస్తీర్ణం ఎ.0.61 సెంట్లలో ఎ.0.25 సెంట్ల విస్తీర్ణం ఇతరులకు విక్రయించగా మిగిలిన విస్తీర్ణం ఎ.0.36 సెంట్లను ప్లాట్లుగా అభివృద్ధిచేసి, పి.ఆర్.నం.12/15 ప్రకారం యనమదల పంచాయతీ కార్యదర్శి నుండి ఆమోదం పొందిన వాటిలోని దక్షిణ భాగం 170 చ.గజాలు లేదా 142.13 చ.మీ.లలో గల ప్లాట్ నం.3 యొక్క విస్తీర్ణం 300 చ.గజాలు కలిగిన ఖాళీ సైటు యొక్క యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 15 అడుగుల వెడల్పు రోడ్డు-23.5 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నం.2 యొక్క ఆస్తి-64.5 అ.లు, **పశ్చిమం:** జి.వెంకటేశ్వర్లు యొక్క సైటు-23.5 అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నం.3 భాగం యొక్క ఆస్తి-66.10 అ.లు
పైన పేర్కొన్న సరిహద్దులలో 170 చదరపు గజాలు లేదా 142.13 చదరపు మీటర్ల ఖాళీ స్థలం ఉంది.

SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద మీకు రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపబడినది. కానీ అది అందజేయబడకుండా తిరిగి వచ్చినది. కావున దిగువ సంతకందారు సదరు చట్టం ప్రకారం సదరు రుణగ్రహీత/ల యొక్క తెలిపిన ఆఖరి చిరునామా ఆవరణములలో ఈ నోటీసులు అతికించడమైనది. కావున ఈ పత్రికా ప్రచురణ చేయడమైనది. మంజూరు నిబంధనలను పాటించుటలో మీరు విఫలమైనందున, ఖాతా ఎన్‌హెచ్‌బి మార్గదర్శకాల ప్రకారం **01-05-2025**న **నిరర్థక ఆస్తి**గా వర్గీకరించడమైనది. ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని మరియు దానిపై **02-05-2025** నుండి అంగీకరించిన రేటు వంతున వడ్డీతో తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది, విఫలమైనచో దిగువసంతకందారు పైన తెలిపిన సెక్యూరిటీని అమలు చేయుటకు SARFAESI చట్టము క్రింద తగిన చర్యలు తీసుకొనుటకు ముందుకుసాగెదరు. తదుపరిగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను/హామీదారులను కోరడమైనది.

తేది: 07-05-2025, ప్రదేశం: గుంటూరు — **సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1. మెస్సర్స్ వాసవి ఎలక్ట్రో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ ఇమ్మడి బాబ్జీ, డి నెం. 3-67, ఆంధ్రా బ్యాంక్ రోడ్, ఇబ్రహీంపట్నం, ఎన్‌టిఆర్-521456.
2. శ్రీ ఇమ్మడి బాబ్జీ (మేనేజింగ్ డైరెక్టర్), తండ్రి : ఇమ్మడి ఈశ్వర చంద్ర విద్యా సాగర్, 41-3-8/A, ఫ్లాట్ నెం.501, ది బ్లూ ఓక్స్ ప్రైమ్, బియ్యపు కోట్ల వారి బజార్, కృష్ణలంక, విజయవాడ-520013.
3. శ్రీ ఇమ్మడి ఈశ్వర చంద్ర విద్యా సాగర్ (డైరెక్టర్), తండ్రి : అమ్మన్న, డి.నెం. 3-67, ఆంధ్రా బ్యాంక్ రోడ్, ఇబ్రహీంపట్నం, ఎన్‌టిఆర్-521456.
4. శ్రీ ఇమ్మడి యుగంధర్ (తనఖాదారు/హామీదారు), తండ్రి : ఇమ్మడి ఈశ్వర చంద్ర విద్యా సాగర్, డి.నెం.3-67, ఆంధ్రా బ్యాంక్ రోడ్, ఇబ్రహీంపట్నం, ఎన్‌టిఆర్-521456.
5. శ్రీమతి ఇమ్మడి అనిత (తనఖాదారు/హామీదారు), భర్త : ఇమ్మడి బాబ్జీ, 41-3-8/A, ఫ్లాట్ నెం.501, ది బ్లూ ఓక్స్ ప్రైమ్, బియ్యపు కోట్ల వారి బజార్, కృష్ణలంక, విజయవాడ-520013.
6. శ్రీ ఇమ్మడి ఈశ్వర చంద్ర విద్యా సాగర్ (డైరెక్టర్), తండ్రి : అమ్మన్న, డోర్ నెం.73-4-24, వార్డ్ నెం.32/1, ఫ్లాట్ నెం.76, అసెస్‌మెంట్ నెం.31871బి, దొంక రోడ్, తోట వారి వీధి, విజయవాడ-520010.
7. శ్రీమతి ఇమ్మడి అనిత (తనఖాదారు/హామీదారు), భర్త : ఇమ్మడి బాబ్జీ, డి.నెం.74-14-60, పటమట, విజయవాడ-520010.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, కొండపల్లి బ్రాంచ్ నుండి మెస్సర్స్ వాసవి ఎలక్ట్రో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ ఇమ్మడి బాబ్జీ మరియు డైరెక్టర్: శ్రీ ఇమ్మడి ఈశ్వర చంద్ర విద్యా సాగర్ గార్లు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
OD MSME (WORKING CAPITAL) A/c No. 33441250000333	రూ. 3,50,00,000/- తేది. 24.07.2024	రూ. 4,69,15,590.10/-	15.05%
GECL 1.0 A/c No. 170003174795	రూ. 55,00,000/- తేది. 31.12.2021	రూ. 37,89,189.20/-	11.35%
TB3GOPG221870015	బ్యాంక్ గ్యారంటీ (Not Invoked)	రూ. 20,00,000.00/-	
BG ని ఉపయోగించిన తర్వాత క్లీన్ వడ్డీని జరిమానా ఛార్జీలతో పాటు ఏదైనా ఉంటే వసూలు చేస్తారు.			
TB3GPGE230860017	బ్యాంక్ గ్యారంటీ (Not Invoked)	రూ. 16,75,000.00/-	
BG ని ఉపయోగించిన తర్వాత క్లీన్ వడ్డీని జరిమానా ఛార్జీలతో పాటు ఏదైనా ఉంటే వసూలు చేస్తారు.			
TB3GPGE231930020	బ్యాంక్ గ్యారంటీ (Not Invoked)	రూ. 31,52,000.00/-	
BG ని ఉపయోగించిన తర్వాత క్లీన్ వడ్డీని జరిమానా ఛార్జీలతో పాటు ఏదైనా ఉంటే వసూలు చేస్తారు.			
TB3GPGE240290030	బ్యాంక్ గ్యారంటీ (Not Invoked)	రూ. 21,97,250.00/-	
BG ని ఉపయోగించిన తర్వాత క్లీన్ వడ్డీని జరిమానా ఛార్జీలతో పాటు ఏదైనా ఉంటే వసూలు చేస్తారు.			
TB3GPGE240760032	బ్యాంక్ గ్యారంటీ (Not Invoked)	రూ. 9,99,000.00/-	
BG ని ఉపయోగించిన తర్వాత క్లీన్ వడ్డీని జరిమానా ఛార్జీలతో పాటు ఏదైనా ఉంటే వసూలు చేస్తారు.			
33443070002118	3 ఇన్వోక్డ్ బ్యాంక్ హామీదారుల కోసం డెబిట్ చేయబడిన కరెంట్ ఖాతా అనగా 1. TB3BGFN182630001 2. TB3GOPG210830003 3. TB3GPGE242900033	రూ. 33,18,966.00/-	18.10%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 01.05.2025న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.6,40,46,995.30 (అక్షరాల అక్షరాల ఆరు కోట్ల నలభై లక్షలు నలభై ఆరు వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయల ముప్పై పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

1) కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయితీ, ఆంధ్రాబ్యాంక్ రోడ్డు వద్ద ఆర్.ఎస్. నెం.238/A, విస్తీర్ణం 317.00 చ॥గ॥లులోని అసెస్‌మెంట్ నెం.288, డోర్ నెం.3-67 తో ఉన్న గ్రౌండ్ + 2 అంతస్తుల ఆర్‌సిసి భవనం. **హద్దులు : ఉత్తరం :** పంచాయితీ పెద బజార్ - 45.0 అ॥లు, **దక్షిణం :** పంచాయితీ గల్లీ బజార్ - 41.06 అ॥లు, **తూర్పు :** చిలుకూరు వెంకట లక్ష్మీ హనుమంత రావు గారి హద్దు గోడ - 66.0 అ॥లు, **పడమర :** జి. మాధవ రావు గారి ఆస్తి మరియు ఈ ఆస్తికి కూడా మధ్యన ఉన్న హద్దు గోడ - 66.0 అ॥లు.
టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ ఇమ్మడి ఈశ్వర చంద్ర విద్యా సాగర్, తండ్రి: అమ్మన్న

2) ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామ పంచాయితీ, APIIC అసెస్‌మెంట్ నెం.1295, ఫ్లాట్ నెం.167, ఆర్.ఎస్. నెం.114/1A3 నందు విస్తీర్ణం 860.54 చ॥గ॥లు లేదా 719.5 చ॥మీ॥లులోని ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** 12.0 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.185, **తూర్పు :** ప్లాట్ నెం.168, **పడమర :** ప్లాట్ నెం.166-B.
టైటిల్ హోల్డర్ పేరు : మెస్సర్స్ వాసవి ఎలక్ట్రో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ ఇమ్మడి బాబ్జీ.

3) కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం, కొండపల్లి గ్రామ పంచాయితీ, ఫ్లాట్ నెం.166-B, రీ సర్వే నెం.114/1A3, ఆర్.ఎస్.నెం.114 నందు విస్తీర్ణం 907.66 చ॥గ॥లు లేదా 758.9 చ॥మీ॥లులోని ఇండస్ట్రియల్ షెడ్ APIIC అసెస్‌మెంట్ నెం.1294 తో ఉన్న ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** 12.0 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.186-B, **తూర్పు :** ప్లాట్ నెం.167, **పడమర :** ప్లాట్ నెం.186-A.
టైటిల్ హోల్డర్ పేరు : మెస్సర్స్ వాసవి ఎలక్ట్రో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ ఇమ్మడి బాబ్జీ.

4) కృష్ణా జిల్లా, పడమట సబ్ రిజిస్ట్రార్ వద్ద ఆర్.ఎస్.నెం.186/1, తోట వారి వీధి, దొంక రోడ్డు, అసెస్‌మెంట్ నెం.31871B, ఫ్లాట్ నెం.76, వార్డు నెం.32/1 నందు విస్తీర్ణం 153.00 చ॥గ॥లులోని డోర్ నెం.73-4-24 తో ఉన్న ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ భవనం. **హద్దులు: ఉత్తరం:** పసుపులేటి సుబ్బారావు ఆస్తి హద్దు గోడ - 44.5 అ॥, **దక్షిణం:** యర్రపోతు సీతా రావమ్మ యొక్క ఆస్తి - 44.5 అ॥, **తూర్పు:** పురంశెట్టి శ్రీనివాసరావు & ఇతరుల ఆస్తి - 31.0 అ॥, **పడమర:** దారి - 31.0 అ॥.
టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ ఇమ్మడి ఈశ్వర చంద్ర విద్యా సాగర్, తండ్రి: అమ్మన్న

5) కృష్ణా జిల్లా. కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, పోరంకి గ్రామ పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం. 337/1 & 337/3 నందు విస్తీర్ణం 128.33 చ॥గ॥లులోని ఖాళీ ఇంటి స్థలం. **హద్దులు (కొత్త డి.నెం.2-11): ఉత్తరం :** 33.00 అ॥లు - పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** 33.00 అ॥లు - బోయ వెంకట సుబ్బారావు గారి ఆస్తి, **తూర్పు :** 35.00 అ॥లు - ఫ్లాట్ నెం.18 కోగంటి పార్వతి గారి స్థలం, **పడమర :** 35.00 అ॥లు - మాదేన్ పర్వీన్ గారు అమ్మిన ఆస్తి.
టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ ఇమ్మడి యుగంధర్, తండ్రి : ఇమ్మడి ఈశ్వర చంద్ర విద్యా సాగర్.

6) కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, పోరంకి గ్రామ పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం. 337/1 & 337/3, ఫ్లాట్ నెం.1 నందు విస్తీర్ణం 194 చ॥గ॥లు లోని ఖాళీ ఇంటి స్థలం. **హద్దులు (కొత్త డి.నెం.2-11): ఉత్తరం :** ఫ్లాట్ నెం.2 - 50.0 అ॥లు, **దక్షిణం :** బోయ వెంకట సుబ్బారావు గారి ఆస్తి - 50.0 అ॥లు, **తూర్పు :** ఇమ్మడి యుగంధర్ గారికి చెందిన స్థలం - 35.00 అ॥లు, **పడమర :** తాటినేను కమలమ్మ గారి ఆస్తి - 35.00 అ॥లు.
టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ ఇమ్మడి యుగంధర్, తండ్రి : ఇమ్మడి ఈశ్వర చంద్ర విద్యా సాగర్.

3. **శ్రీమతి జంపని జయలక్ష్మి, భర్త: జె. కృష్ణ బాబు,** ఫ్లాట్ నెం: 501, బృందావన్ రెసిడెన్సీ, 8వ లైన్, చంద్రమౌళి నగర్, గుంటూరు – 522007.
4. **జంపని అనూష, తండ్రి: జె. కృష్ణ బాబు,** ఫ్లాట్ నెం: 501, బృందావన్ రెసిడెన్సీ, 8వ లైన్, చంద్రమౌళి నగర్, గుంటూరు – 522007.
5. M/s JLDM **గార్డెన్స్,** ఫ్లాట్ నెం: 501, బృందావన్ రెసిడెన్సీ, 8వ లైన్, చంద్రమౌళి నగర్, గుంటూరు – 522007.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట ''చట్టం''గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై ''సెక్యూర్డ్ క్రెడిటార్'' గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట ''చట్టం''గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట ''రూల్స్''గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s **అఖిల ఆగ్రో ప్రొడక్ట్స్,** తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్ M/s **అఖిల ఆగ్రో ప్రొడక్ట్స్** కు సంబంధించిన బకాయి **రూ. 10,04,10,309.50 (అక్షరాల పది కోట్ల నాలుగు లక్షల పది వేల మూడు వందల తొమ్మిది రూపాయలు మరియు యాభై పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 08.02.2018 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 07.05.2018**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలులో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసిన బకాయి **తేది 30.04.2025 నాటికి రూ.36,51,78,694 (అక్షరాల ముప్పై ఆరు కోట్ల యాభై ఒక లక్ష డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసి చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, గుంటూరు నుండి హైదరాబాద్ రోడ్డు, పులిచింతల రెహబిలిటేషన్ కాలనీ ప్రక్కన, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, అయ్యప్ప ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ వెనుక, డి.నెం. 8/ఎ2ఎ, 9/1, ప్లాట్ నెం. 1-54 (3,7-10,27,45,46 నెంలు కాకుండా), సేల్‌డీడ్ నెం. 2807/2013, తేది. 29-05-2013 మరియు 5490/2013, తేది. 19-11-2013, మెస్సర్స్ జెఎల్‌డిఎమ్ గార్డెన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ జంపాని కృష్ణబాబు, తండ్రి: తాతయ్య (పార్టనర్ల యొక్క భర్త, తండ్రి) పేరునగల **11616 చ॥గ॥లు రెసిడెన్షియల్ స్థలం.**

తేది: 30.04.2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఎవరీ సోఫియా, వ్యోమికా..?

శ్రీనగర్ : పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ బ్రీఫింగ్ ఇచ్చింది. భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు మహిళలు దాడుల వివరాలు వెల్లడించడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇంత క్లిష్టమైన ఆపరేషన్ గురించి దేశ ప్రజలకు వెల్లడించిన వారిద్దరే.. కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రితో కలిసి వారిద్దరూ 'ఆపరేషన్ సిందూర్' గురించి వివరించారు. ధీరోచిత ఆ ఇద్దరి మహిళా జవాన్ల నేపథ్యం ఇది..

సోఫియా, వ్యోమికా.

సోఫియా ఖురేషి : గుజరాత్‌కు చెందిన సోఫియా.. బయోకెమిస్ట్రీలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆమెకు పీస్ కీపరింగ్ అపార అనుభవం ఉంది. ఐరాసకు చెందిన పీస్ మిషన్‌లో భాగంగా 2006లో కాంగోలో విధులు నిర్వర్తించారు. 2016లో పుణెలో జరిగిన 'ఎక్సర్‌సైజ్ 18' పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి చరిత్ర సృష్టించారు. అది మల్టీ నేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్. దానిలో 18 దేశాలు పాల్గొన్నాయి. అన్ని దేశాలు ఉన్నప్పటికీ.. ఒక్క భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించడం గమనార్హం. అప్పుడు బలగాలు శాంతి పరిరక్షణ కార్యకలాపాలు, మందుపాతర తొలగింపుపై దృష్టిసారించాయి. 1990ల్లో సోఫియా సైన్యంలో చేరారు. ఆర్మీ సిగ్నల్ కోర్‌కు చెందిన సీనియర్ ఆఫీసర్. మూడు దశాబ్దాల ప్రయాణంలో ఆమె నాయకత్వ వైఖరి ప్రదర్శించారు. తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ ఆమె పనితీరును ప్రశంసించారు కూడా.

వ్యోమికా సింగ్ : చిన్నప్పుడే పైలట్ కావాలని కలలు కన్నారు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. చదువుకునే రోజుల్లో ఎన్‌సిసిలో చేరారు. ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసిన ఆమె.. తన కలకు తగ్గట్టుగా భారత వైమానిక దళంలోని హెలికాప్టర్ పైలట్‌గా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. తన కుటుంబం నుంచి భారత భద్రతా బలగాల్లో చేరిన తొలి వ్యక్తి ఆమె కావడం విశేషం. జమ్మూకాశ్మీర్, ఈశాన్య భారతంలోని ఎత్తైన ప్రాంతాలతో పాటు అత్యంత సవాలుతో కూడిన ప్రాంతాల్లో చేతక్, చీతా హెలికాప్టర్లను నడిపారు. పలు రెస్క్యూ ఆపరేషన్లలో పాలుపంచుకొన్నారు.

సంయమనం పాటించాలి

- ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెరెస్

న్యూఢిల్లీ : భారత్, పాక్ మధ్య నెలకొన్న సైనిక ఉద్రిక్తతల పట్ల ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. అయితే దక్షిణాసియాకు చెందిన రెండు పొరుగు దేశాలు సైనిక పరంగా సంయమనం పాటించాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ సూచించారు. భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణను ప్రపంచం భరించలేదని ఆయన చెప్పారు.

ఉద్రిక్తతలు సమసిపోతాయి : ట్రంప్ ఆశాభావం

భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న సైనిక ఉద్రిక్తతలు త్వరలోనే సమసిపోతాయని అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొనడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ట్రంప్ భారత్ దాడులను ఖండించనూ లేదు. ప్రతీకారానికి దిగవద్దని పాకిస్తాన్‌ను కోరనూ లేదు. ఇదిలావుండగా భారత భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తన అమెరికా సహచరుడు మార్కో రుబియోకు ఆపరేషన్ సిందూర్‌పై వివరణ ఇచ్చారు. అమెరికాతో పాటు పలు దేశాల నేతలకు కూడా ఆయన దాడుల సమాచారాన్ని అందించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సభ్యులకు, మన దేశంలో చైనా రాయబారిగా పనిచేస్తున్న ఫెయిహాంగ్‌కు, రష్యా రాయబారిగా పనిచేస్తున్న డెనిస్ అలిపోవ్‌కు కూడా పరిస్థితిని వివరించారు. ఖతార్ ప్రధానికి, విదేశాంగ మంత్రికి విదేశాంగ మంత్రి జైశంకర్ ఫోన్ చేసి వివరాలు తెలియజేశారు.

జనాభా కోసం ప్రత్యేక పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

వస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ కొత్తదనాన్ని పెంచు కుంటూ, సాంకేతికపై అవగాహన పెంచుకుంటే పాలనలో ఉత్తమ ఫలితాలు వస్తాయని చెప్పారు. అలాగే జిఎస్‌డిపి వృద్ధిపైనా అధికారులతో చర్చించారు. 2029, 2047 నాటికి నిర్దేశించుకున్న వృద్ధి లక్ష్యాలను సాధించేందుకు గట్టిగా ప్రయత్నించాలని అధికారులకు సూచించారు.

'ఆపరేషన్ సిందూర్'కు అభినందనలు

సమీక్షా సమావేశంలో తొలుత 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ జరిగింది. పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం జరిపిన దాడులను సిఎం ప్రశంసించారు. పహల్గాం దాడికి కేంద్రం గట్టి సమాధానం ఇచ్చిందని, ప్రభుత్వ విదేశాంగ విధానం కారణంగానే ప్రపంచ దేశాల మద్దతు లభిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పియూష్‌కుమార్, ఇతర ఆర్థిక, ప్రణాళిక శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్ని స్థాయిల్లో సిద్ధంగా ఉండాలి
సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై సిఎం సమీక్ష

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అన్ని స్థాయిల్లో అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై సిఎం వివిధ శాఖల అధికారులతో సచివాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. కేంద్రం సైతం రాష్ట్రప్రభుత్వాల సన్నద్ధతపై పలు సూచనలు చేసిందని, వాటిని పూర్తిగా అమలు చేయాలని చెప్పారు. అన్ని శాఖలు అత్యంత సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు ఆందోళన చెందకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలని, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని, టిటిడి వంటి చోట్ల ప్రత్యేక రక్షణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. 24 గంటలు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వం తరపున కేంద్ర సంస్థలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తామని, ఏ సమయంలో అయినా తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడింది. ముఖ్యంగా భారత్-పాక్ సరిహద్దులోనూ, భారత వైమానిక దళ కీలక స్థావరాలకు సమీపంలోనూ ఉన్న ఎయిర్‌పోర్టులలో విమాన సర్వీసులను నిలిపివేశారు. ఇదిలావుండగా జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సరిహద్దు జిల్లాల డిప్యూటీ కమిషనర్లతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పాకిస్తాన్ సైనికులు సరిహద్దుల వద్ద కాల్పులకు తెగబడుతుండడంతో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై చర్చించారు. అవసరమైన వనరుల సేకరణకు, అత్యవసర పనులకు ప్రతి సరిహద్దు జిల్లాకు ఐదు కోట్ల రూపాయలు, ఇతర జిల్లాలకు రెండు కోట్ల రూపాయల చొప్పున విడుదల చేశారు. సరిహద్దు ప్రాంతాలలో ప్రజల కోసం షెల్టర్లు, బంకర్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని ఆదేశించారు.

అధికారుల వివరణ

పహల్గాం ఉగ్రదాడి మృతులకు, వారి బంధువులకు న్యాయం చేకూర్చడానికే సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు జరిపాయని కల్నల్ సోఫియా ఖురేషి విలేకరులకు తెలిపారు. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని విజయవంతంగా ధ్వంసం చేశామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌పై వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కల్నల్ ఖురేషి విలేకరుల సమావేశం నిర్వహించారు. కచ్చితత్వంతో కూడిన సామర్థ్యంతో, సాంకేతికపరమైన ప్రత్యేక ఆయుధాలతో, వార్‌హెడ్లను జాగ్రత్తగా ఎంపిక చేసుకొని దాడులు జరిపామని, పౌరులు, వారి ఆస్తులకు నష్టం జరగకుండా జాగ్రత్త పడ్డామని వ్యోమికా సింగ్ వివరించారు. దాడులలో పాక్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని స్పష్టం చేశారు. దాడుల సమయంలో ఎంతగానో సంయమనం ప్రదర్శించామని చెప్పారు. అయితే ఒకవేళ పాకిస్తాన్ దుస్సాహసానికి పాల్పడి పరిస్థితి తీవ్ర రూపం దాల్చితే మాత్రం దీటుగా బదులిచ్చేందుకు భారత సాయుధ దళాలు సంసిద్ధంగా ఉన్నాయని అన్నారు. పాకిస్తాన్‌లోనూ, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోనూ ఉన్న ఉగ్ర స్థావరాల చిత్రాలను, వాటిపై జరిగిన దాడుల పుటేజీలను ఈ సమావేశంలో కల్నల్ ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రదర్శించారు. విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగానే ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలను ఎంచుకున్నామని కల్నల్ ఖురేషి చెప్పారు. ఉగ్రవాద చర్యలకు కుట్ర పన్నేది ఆ స్థావరాలలోనే అని అన్నారు. ప్రజలు, వారి ఆస్తులకు ఎలాంటి నష్టం కలగని రీతిలో ఉగ్ర స్థావరాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఉగ్రవాద స్థావరాలపై దాడులకు దారితీసిన కారణాలను వివరిస్తూ 'గత మూడు దశాబ్దాలుగా పాకిస్తాన్ ఓ క్రమ పద్ధతిలో ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మిస్తోంది. అక్కడే నియామకాలు జరుగుతాయి. దాడులు ఎలా జరపాలో చెబుతారు. అందుకు అవసరమైన శిక్షణ ఇస్తారు. లాంచ్‌పాడ్లు కూడా ఉంటాయి. ఈ శిబిరాలు పాకిస్తాన్‌లో, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్నాయి' అని చెప్పారు. దాడులకు ప్రాతిపదికను విక్రమ్ మిస్రి తెలియజేశారు. 'పహల్గాం దాడిపై దర్యాప్తు జరిపినప్పుడు ఉగ్రవాదుల కమ్యూనికేషన్ నోట్స్ బయటపడ్డాయి. ప్రత్యక్షసాక్షులు చెప్పిన వివరాల ప్రకారం ఉగ్రవాదులను గుర్తించాము. దర్యాప్తు సంస్థలకు అదనపు సమాచారం కూడా అందింది. మా నిఘా వర్గాలు కుట్రదారులు, మద్దతుదారుల ఊహాచిత్రాలను రూపొందించాయి' అని ఆయన చెప్పారు. సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడడంలో పాకిస్తాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉన్నదని అన్నారు.



ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ సైన్యం లక్ష్యంగా చేసుకున్న ప్రాంతాలు ఇవే

పహల్గాం దాడి జరిగి పక్షం రోజులు గడిచినప్పటికీ పాకిస్తాన్ తన భూభాగంలోనూ, తన అధీనంలోని ప్రాంతంలోనూ ఉన్న ఉగ్రవాద స్థావరాలు, మౌలిక సదుపాయాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కల్నల్ ఖురేషి గుర్తు చేశారు. పైగా ఖండనలు, ఆరోపణలతో కాలయాపన చేసిందని అన్నారు. భారత్‌పై మరిన్ని దాడులకు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద మాడ్యూల్స్ పథకం పన్నాయని భారత నిఘా వర్గాలు ఉప్పందించాయని, దీంతో వాటిని అడ్డుకోవడం, ముందస్తు చర్యలు తీసుకోవడం తప్పనిసరైందని చెప్పారు. 'తగిన విధంగా స్పందించడానికి, సీమాంతర ఉగ్రవాద దాడులను అడ్డుకోవడానికి భారత్ తనకున్న హక్కును ఈ రోజు ఉదయం ఉపయోగించుకుంది. ఈ దాడులు పరిమితమైనవే. తీవ్రమైనవి కావు. బాధ్యతాయుతంగానే వ్యవహరించాం. ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం, మన దేశానికి పంపే అవకాశమున్న ఉగ్రవాదులను నిర్వీర్యం చేయడం పైనే దృష్టి సారించాం' అని అన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ
కృష్ణాజిల్లా, ఏపి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీమతి పుప్పాల గీత, భర్త: నండూరి వీర వెంకట ప్రసాద్, డి.నెం. 16-202, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301. **2. శ్రీ నండూరి వీర వెంకట ప్రసాద్,** తండ్రి: స్వాములు, డి.నెం.16-202, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, యాక్ట్ 54 ఆఫ్ 2002 (ఇక నుండి SARFAESI చట్టం 8(6)-హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి (55340) వారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 05-10-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి (55340)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. దిగువ పేర్కొన్న ఆస్తి విక్రయానికి నిర్ణయించిన రిజర్వ్ ధర **రూ.59,20,000/- (అక్షరాలా యాభై తొమ్మిది లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే).**

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.05-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

ఏపి-534115, ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, ఇపూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.132/3లో 968 చ.గ.ల ఖాళీ స్థలం శ్రీ నండూరి వీర వెంకట ప్రసాద్ గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** పంట బోదే, **దక్షిణం:** కెతీనీడి సునీత గారి భూమి, పడమర: కెతీనీడు సునీత గారి భూమి, **ఉత్తరం:** పుప్పాల గీత గారి భూమి.

తేది: 28.04.2025
ప్రదేశము: గుడివాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత / డైరెక్టర్స్ / ప్రమోటర్స్ : 1 (ఎ) మెస్సర్స్ ఎస్.ఎస్. అగ్రి గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ / అడ్మిన్ ఆఫీస్ : ఫ్లాట్ నెం. 401, వానమాలి టవర్స్, కృష్ణ నగర్ 3వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **1 (బి) శ్రీమతి చెరుకూరి శిరీష (డైరెక్టర్) భర్త :** నరేష్ చౌదరి, హెచ్.నెం. 5-60-2/10, 4వ లైన్, 2వ క్రాస్, అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **1(సి) శ్రీ చెరుకూరి నరేష్ చౌదరి (డైరెక్టర్),** తండ్రి : చెరుకూరి సాంబశివరావు, హెచ్.నెం. 5-60-2/10, 4వ లైన్, 2వ క్రాస్, అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **హామీదారులు : 2(ఎ) శ్రీమతి చెరుకూరి శిరీష, భర్త :** నరేష్ చౌదరి, హెచ్.నెం. 5-60-2/10, 4వ లైన్, 2వ క్రాస్, అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **2 (బి) శ్రీ చెరుకూరి నరేష్ చౌదరి,** తండ్రి : చెరుకూరి సాంబశివరావు, హెచ్.నెం. 5-60-2/10, 4వ లైన్, 2వ క్రాస్, అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522006. **2 (సి) శ్రీ దారెడ్డి నరేంద్ర రెడ్డి,** తండ్రి : అంకిరెడ్డి, డి.నెం. 3-29-23, గోపికృష్ణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. టి2ఎ, 4వ ఫ్లోర్, కృష్ణ నగర్, గుంటూరు - 522006. **2(డి) శ్రీమతి బోయపాటి జెసింత, భర్త :** సుధాకర్‌రెడ్డి, డి.నెం. 4-5-27/2ఎ, మైత్రి హోమ్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం. 101, విద్యానగర్, 3వ లైన్, గుంటూరు - 522007. **2(ఇ) శ్రీ పెనుమత్స రామచంద్రరాజు,** తండ్రి : సూర్య నారాయణరాజు, డి.నెం. 5-79-15/4, 2వ లైన్, 2వ క్రాస్, అశోక్ నగర్, గుంటూరు - 522002. **2 (ఎఫ్) శ్రీ సుధాకర్ రెడ్డి కటకం,** డి.నెం. 5-60-2/15, 4వ లైన్, 2వ క్రాస్, అశోకనగర్, గుంటూరు, ఎపి - 522002. **2 (జి) శ్రీమతి దాసరి అన్నపూర్ణ,** ఫ్లాట్ నెం. 3, ఎంబిసి అపార్ట్‌మెంట్స్, అశోకనగర్, 3వ లైన్, చంద్రమౌళినగర్, గుంటూరు - 522007.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి చెరుకూరి శిరీష, శ్రీ చెరుకూరి నరేష్ చౌదరి, శ్రీ దారెడ్డి నరేంద్రరెడ్డి, శ్రీమతి బోయపాటి జెసింత, శ్రీ పెనుమత్స రామచంద్రరాజు, శ్రీ సుధాకర్‌రెడ్డి కటకం & శ్రీమతి దాసరి అన్నపూర్ణ గార్ల బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 16-01-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 27-03-2024**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 16-01-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ, అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

ఐటమ్ నెం. 1 : దారెడ్డి నరేంద్రరెడ్డి, తండ్రి : డి. అంకిరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు, కృష్ణా నగర్ 1వ లైన్, పార్క్‌రోడ్డు, కొత్త డోర్ నెం. 13-13-540, డోర్ నెం. 3-29-23, వార్డు నెం. 3, నల్లపాడు డి.నెం. 36, అసిస్‌మెంట్ నెం. 30014/11, కొత్త అసిస్‌మెంట్ నెం. 111139 వద్ద మొత్తం 571 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన గోపి కృష్ణ రెసిడెన్సీ నందు అవిభక్త లేదా పేర్కొనబడని వాటా 33.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఆస్తితోపాటు ఫ్లింత్ ఏరియా 790 చ॥అ॥ (కామన్ ఏరియా & పార్కింగ్ ఏరియాతో కలిపి) మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి2ఎకి చెందిన అర్బన్ రెసిడెన్షియల్ నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా మరియు కారిడార్, **దక్షిణం :** కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం. టి2కి జాయింట్ గోడ, **పడమర :** గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా, **ఉత్తరం :** గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా,

ఐటమ్ నెం. 2 : దారెడ్డి నరేంద్రరెడ్డి, తండ్రి : డి. అంకిరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, కృష్ణా నగర్ 3వ లైన్, డోర్ నెం. 3-29-40/1, నల్లపాడు డి.నెం. 34/2, 411ఎ, 41/1బి, 42 & 43 వద్ద మొత్తం 635 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన శ్రీ వనమాలి టవర్స్ నందు అవిభక్త లేదా పేర్కొనబడని వాటా 63.5 చ॥గ॥ విస్తీర్ణంలోని ఆస్తితోపాటు ఫ్లింత్ ఏరియా 1670 చ॥అ॥ (కామన్ ఏరియా & పార్కింగ్ ఏరియాతో కలిపి) మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401 కి చెందిన అర్బన్ రెసిడెన్షియల్ నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** కామన్ కారిడార్, కామన్ లిఫ్ట్, మెట్లు & ఫ్లాట్ నెం. 402, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

ఐటమ్ నెం. 3 : శ్రీమతి దాసరి అన్నపూర్ణ, భర్త : మోహనరావు గారి పేరిట గుంటూరు, మారుతి వేర్‌బ్రిడ్జి ఎదురుగా, పాండురంగ నగర్, 1వ లైన్, కొత్త డోర్ నెం. 133-10-2112, కొరిటిపాడు సబ్ డిస్ట్రిక్ట్, కొరిటిపాడు గ్రామం, డి.నెం. 150/1 వద్ద 168 చ॥గ॥ల విస్తీర్ణంలోని అర్బన్ రెసిడెన్షియల్ ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** షేక్ యూసఫ్ గారి ఆస్తి, **దక్షిణం :** 30 అ॥ రోడ్డు, **పడమర :** కొడాలి సాంబశివరావు, **ఉత్తరం :** కొత్తకోట సామ్రాజ్యం.

ఐటమ్ నెం. 4 : శ్రీమతి దాసరి అన్నపూర్ణ, భర్త : మోహనరావు గారి పేరిట గుంటూరు, శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున గుడి ఆర్చి రోడ్డు, పాండురంగ నగర్, 2వ లైన్, కొత్త డోర్ నెం. 133-9-1930, కొరిటిపాడు సబ్ డిస్ట్రిక్ట్, కొరిటిపాడు గ్రామం, డి.నెం. 150/1, టి.ఎస్.నెం. 150/1 వద్ద 215-6/9 చ॥గ॥ల విస్తీర్ణంలోని అర్బన్ రెసిడెన్షియల్ ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** యలమంచి సీతా మహాలక్ష్మి, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** హనుమంతరావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఎ. వెంకటేశ్వర్లు గారి ఆస్తి.

ఐటమ్ నెం. 5 : పెనుమత్స రామచంద్రరాజు గారి పేరిట గుంటూరు టౌన్, రాజా గారి తోట లైన్, మున్సిపల్ వార్డు నెం. 5, కొత్త వార్డు నెం. 11, బ్లాక్ నెం. 8, టి.ఎస్.నెం. 1071, డోర్ నెం. 11-1-1 నుండి 11-1-5 మరియు 11-1-7 నుండి 11-1-12, నాజ్ సెంటర్ దగ్గర, మొత్తం స్థలము 1076.49 చ॥గ॥ అందలి అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 672.44 చ॥గ॥లు అందలి 404.00 చ॥గ॥లు టెర్రస్‌తో కలిపి ఉన్నది. అందలి 249.74 చ॥గ॥లు అన్యాక్రాంతమైనది. మరియు మిగిలిన ఆస్తి 422.70 చ॥గ॥లు మరియు 404.0 చ॥గ॥లు టెర్రస్‌తో కలిపి ఉన్నది. గ్రౌండ్ ఫ్లోర్‌లో బ్యాంక్ వారికి సెక్యూరిటీగా అందించబడిన భవనం యొక్క ఫ్లింత్ ఏరియా 5194.08 చ॥అ॥లు, మూడవ అంతస్తులో 8128.36 చ॥అ॥లు, 4వ అంతస్తులో 8900.00 చ॥అ॥లు మరియు 5వ అంతస్తులో 5293.70 చ॥అ॥లు (మొత్తం ఫ్లింత్ ఏరియా 27516.14 చ॥అ॥లు). **ఫ్లాట్‌కి హద్దులు (గ్రౌండ్ ఫ్లోర్ పార్ట్) : తూర్పు :** ఇతరుల ఆస్తితో కలిపి జాయింట్ గోడ, **దక్షిణం :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర :** రోడ్డు సైడ్‌కి శూన్యాకాశము, **ఉత్తరం :** రోడ్డు సైడ్‌కి శూన్యాకాశము. (ఫ్లింత్ ఏరియా 5194.08 చ॥అ॥లు). **ఫ్లాట్‌కి హద్దులు (మూడవ ఫ్లోర్ పార్ట్) : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము మరియు ఇతరులు, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** రోడ్డు సైడ్‌కి శూన్యాకాశము. (ఫ్లింత్ ఏరియా 8128.36 చ॥అ॥లు). **ఫ్లాట్‌కి హద్దులు (నాల్గవ ఫ్లోర్ పార్ట్) : తూర్పు :** రోడ్డు వైపుకి శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము మరియు ఇతరులు, **పడమర :** శూన్యాకాశము మరియు ఇతరులు, **ఉత్తరం :** రోడ్డు సైడ్‌కి శూన్యాకాశము. (ఫ్లింత్ ఏరియా 8900.00 చ॥అ॥లు). **ఫ్లాట్‌కి హద్దులు (ఐదవ ఫ్లోర్ పార్ట్) : తూర్పు :** రోడ్డు వైపుకి శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము మరియు ఇతరులు, **పడమర :** శూన్యాకాశము మరియు ఇతరులు, **ఉత్తరం :** శూన్యాకాశము మరియు ఇతరులు. (ఫ్లింత్ ఏరియా 5293.70 చ॥అ॥లు).

ఐటమ్ నెం. 6 : బోయపాటి జెసింత, భర్త : కటకం సుధాకర్‌రెడ్డి గారి పేరిట గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, విద్యానగర్, 3వ లైన్, ఫస్ట్ క్రాస్, డోర్ నెం. 4-5-28/54-డి, పాత వార్డు నెం. 18, బ్లాక్ నెం. 24, టి.ఎస్.నెం. 1779, ఫ్లాట్ నెం. 6, డి.నెం. 16/1ఎ, కొరిటిపాడు గ్రామం వద్ద మొత్తం 659.39 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు నిర్మించిన మైత్రి హోమ్స్ నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 38.175 చ॥గ॥ల విస్తీర్ణంతో స్థలంతో కలిపి ఫ్లింత్ ఏరియా 1100 చ॥అ॥లు (కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియాతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 101కి చెందిన అర్బన్ రెసిడెన్షియల్ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా, **దక్షిణం :** గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా మరియు కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము మరియు ఫ్లాట్ నెం. 101 మరియు 102కి మధ్య లిఫ్ట్, **ఉత్తరం :** కామన్ కారిడార్.

ఐటమ్ నెం. 7 : చెరుకూరి నరేష్ చౌదరి, తండ్రి : సాంబశివరావు మరియు చెరుకూరి శిరీష, భర్త : నరేష్ చౌదరి గార్ల పేరిట గుంటూరు సిటీ, స్వామి థియేటర్ దగ్గర, ఉమా మహేశ్వరరావు కాలనీ దగ్గర, డోర్ నెం. 3-6-13, వార్డు నెం. 18, బ్లాక్ నెం. 16, టి.ఎస్.నెం. 1416, నల్లపాడు గ్రామం, పాత డి.నెం. 95/1బి మరియు 96/ఎ వద్ద మొత్తం 12100.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు నిర్మించిన 'ఎన్‌సిసి పార్క్ స్టేసర్' నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 153.41 చ॥గ॥ల ఆస్తితో పాటు ఫ్లింత్ ఏరియా 3138 చ॥అ॥లు (కామన్ ఏరియా మరియు రెండు కార్ పార్కింగ్ ఏరియాలతో కలిపి) బి-బ్లాక్ నందు మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 303కి చెందిన అర్బన్ రెసిడెన్షియల్ ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** పాత్‌వే, **దక్షిణం :** డ్రైవ్ వే, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** పాత్‌వే.

తేది : 28-04-2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వేసవి విడిది

మార్పు

లక్ష్మీపూర్ గ్రామంలో తొమ్మిదో తరగతి చదువుతున్న ధ్రువ, చైతన్య అనే ఇద్దరు స్నేహితులు ఉన్నారు. ధ్రువ బడిలో చెప్పిన పాఠాలు, మాటలు శ్రద్ధగా వినేవాడు. చైతన్య మాత్రం ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను, మాటలను అసలు వినేవాడు కాదు.

పరీక్షలు ముగిసి వేసవి సెలవులు వచ్చాయి. సెలవుల్లో ఏం చేయాలో ఉపాధ్యాయులు వివరంగా చెప్పారు. 'ఎండలో బయట ఎవరూ తిరగకూడదు అని, అలా తిరిగితే వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుందన్నా'రు. సెలవుల్లో కథల పుస్తకాలు చదవడం, రాయడం, బొమ్మలు గీయడం, తయారుచేయడం, డైరీ రాయడం లాంటి పనులు చేయాల'ని సూచించారు. 'పిల్లలు స్కూలు లైబ్రరీలో పుస్తకాలు చదువుకోవచ్చు' అని చెప్పారు. అలాగే ఎండాకాలంలో మూగజీవాలకు నీళ్లు పెడుతూ ఉండాల'న్నారు.

సెలవులు ప్రారంభమైన నాటి నుండి ధ్రువ బడిలో మాస్టార్లు చెప్పిన పాఠాలు తు.చ తప్పకుండా చేశాడు. లైబ్రరీకి వెళ్లి పుస్తకాలు చదివాడు. ఎండలో తిరక్కుండా ఇంట్లోనే ఉండి బొమ్మలు గీయడం, కథలు రాయడం నేర్చుకున్నాడు. చైతన్య మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ఎండకి బయటికి వెళ్లి ఆడుకున్నాడు.

స్నేహితుడు అలా తిరగడం ధ్రువకి నచ్చలేదు. ఎలాగైనా తనలో మార్పు తీసుకురావాలని అనుకున్నాడు. ఒక రోజు ధ్రువ కూడా చైతన్యతో కలిసి బయటికి వెళ్లాడు. అప్పుడు కొన్ని ఆవులు, గేదెలు చెట్ల కింద సేదతీరుతున్నాయి. వాటి దరిదాపుల్లో ఎక్కడా నీళ్ల తొట్టెలు లేవు. 'ఇక్కడ నీళ్ల బకెట్లు పెడదాం చైతన్య' అన్నాడు ధ్రువ. 'ఏం అవసరం లేదు. వాటి యజమానులు ఆ పని చూసుకుంటారు. మనం ఇంటికి వెళదాం పదా!' అన్నాడు చైతన్య. ఆ మాటలు పట్టించుకోకుండా ధ్రువ వాటికి నీళ్లు పెట్టాడు. అప్పుడే అటువైపు వచ్చిన ఓ పెద్దాయన ధ్రువ చేసిన పనిని మెచ్చుకున్నాడు.

ఆ తరువాత ధ్రువ ఇంటికి వెళ్లాడు. చైతన్య మాత్రం ఎండలో బాగా ఆడాడు. చాలా దాహం వేస్తుంది. నాలుక తడి ఆరిపోతుంది. స్పృహ కోల్పోయేలా ఉంటుంది. ఇంతలో అటువైపు వచ్చిన ధ్రువ వెంటనే చైతన్యను చెట్టు నీడకి తీసుకెళ్లాడు. అక్కడ కుండలోని నీటిని ఇచ్చాడు. కాస్త తేరుకున్నాక ఇంటికి తీసుకెళ్లాడు. ధ్రువ చేసిన సహాయానికి చైతన్య కృతజ్ఞతలు చెప్పాడు. ఇదే మంచి సమయమని ధ్రువ చైతన్యతో మాస్టార్లు చెప్పిన మాటలు మరోసారి చెప్పాడు. ఆ మాటలతో చైతన్య ఆలోచనల్లో పడ్డాడు. ఇకనుంచి ధ్రువతో కలిసి ఉంటానని, తను చేసే అన్ని మంచి పనుల్లో తాను కూడా పాల్గొంటానని మాట ఇచ్చాడు. చైతన్యలో మార్పు వచ్చినందుకు ధ్రువ చాలా సంతోషించాడు.

– తల్లెల కీర్తి,
8వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
లక్ష్మీపూర్,
ఆదిలాబాద్ జిల్లా.

అమ్మకోసం ...

కరిగే వెన్నెలను అడిగా
నా తల్లి ఎక్కడని...
అమావాస్యై సమాధానమిచ్చింది
వెలిగే సూర్యుడిని వేడుకొన్న
గ్రహణమై బదులిచ్చాడు
పూసే కుసుమాలను ప్రశ్నించా
వాడిన మేనుతో
తలవాల్చాయి
విహరించే పక్షులను బతిమిలాడ
కనబడనంత ఎత్తుకు ఎగిరాయి
ఎగసిపడే కెరటాలతో పలికా
తీరాన్ని తాకి మరలాయి
గర్జించే మేఘాన్ని చూసా
మెరుపై మాయమయ్యింది
అమ్మకోసం ఏడుస్తున్న నాకు
ప్రకాశించే తారలు బదులిచ్చాయి
మీ అమ్మని మాలో చూసుకోమని..

- పోడేటి సమజ్ఞ,
డిగ్రీ ప్రథమ సంవత్సరం,
కరీంనగర్.

బొమ్మల కొలువు

ఆరోన్ హెన్రిక్స్,
2వ తరగతి, ఎంపియుపి ఉర్దూ స్కూల్,
పోలకంపాడు.

వెనిగళ్ళ ఋత్విక,
1వ తరగతి,
లిటిల్ ఫ్లవర్ స్కూలు,
గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com 83329 25496

JEEVANA జీవన the family

పిల్లలు బాగా ఇష్టపడేది డ్యాన్స్ చేయటం. కొద్దిగా ప్రోత్సహిస్తే కిర్రాక్ డ్యాన్స్‌లతో దుమ్ము దులిపేస్తారు. అదే డ్యాన్స్ మాస్టర్ వద్ద శిక్షణ ఇస్తే టాపు లేపేస్తారు. పాటకు తగ్గ రిథమ్‌తో డ్యాన్స్‌లు చేయటం పిల్లలకు బాగా ఇష్టం. పిల్లల్లో డ్యాన్స్ నైపుణ్యాన్ని వెలికితీయటం ద్వారా వారిని ప్రోత్సహించటానికి జాషువా సాంస్కృతిక వేదిక శ్రీకారం చుట్టింది. సినిమాల్లోని కొత్త, పాటలు, జానపదాలు, సాంఘిక గేయాలు, కోలాట పాటలు ఏదైనా సంగీతానికి అనుగుణమైన బాణీతో పిల్లలు డ్యాన్స్ కడుతుండటం చూడముచ్చటగా సాగుతోంది.

సెలవుల్లో సందడిగా .. సరదాగా ...

విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) సహకారంతో జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా అనేక సాహిత్య, సాంస్కృతిక, కళలను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. విద్యార్థినీ విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీసే అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగానే ఈ ఏడాది వేసవిని పురస్కరించుకుని ఆ సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలోని విద్యాధరపురం రాయల్ పబ్లిక్ స్కూల్, సింగ్‌నగర్ ప్రకాష్‌నగర్ రుషి పబ్లిక్‌స్కూల్, కృష్ణలంక రాణీగారితోట బాలాజీనగర్ మహితా పబ్లిక్‌స్కూల్, క్రీస్తురాజపురంలోని అంబేద్కర్ పూలే భవన్‌లో ఈ శిబిరాలు కొనసాగుతున్నాయి. ఇందులో వందలాది మంది వరకూ పలు బ్యాచ్‌లుగా శిక్షణలు పొందుతున్నారు.

కిర్రాక్ డ్యాన్స్‌లు... అదిరేటి స్టెప్పులు

వారంతా పిల్లలు.. డ్యాన్స్‌ల్లో దుమ్ములేపుతున్నారు. డ్యాన్స్ మాస్టర్లు స్టెప్పులు ప్రాక్టీస్ చేయిస్తుంటే పిల్లలు చాలా చక్కగా చూడముచ్చటగా నర్తిస్తున్నారు. కిర్రాక్ డ్యాన్స్‌లతో అదరగొడుతున్నారు. బ్రేక్, రాక్ డ్యాన్సులతో కేక పుట్టిస్తున్నారు. బేసిక్ మెథడ్స్ నుంచి అన్ని ఫండమెంటల్ స్టెప్స్ నేర్పిస్తున్నారు. డ్యాన్స్ నేర్చుకోవటానికి ఐదు నుంచి 75 సంవత్సరాలలోపు వయస్సు వారెవరైనా మూడు స్టెప్పులు ముందుగా నేర్చుకోవాలి. అందులో లెఫ్టలెగ్, రైట్ లెగ్ మూమెంట్స్, బాడీవేవ్స్ డిఫరెంట్ మూమెంట్స్‌లో డ్యాన్స్‌ను నేర్పిస్తున్నారు. ఒన్టు త్రీ ఫోర్ ఫైవ్ సిక్స్ సెవన్ ఎయిట్ అంటూ స్టెప్పులు మూవెంట్స్ ఇస్తుంటే పిల్లలు చక్కగా ప్రాక్టీస్ చేస్తున్నారు. సినిమాల్లోని పాత, కొత్త పాటలకు వీరు ఎంచక్కా డ్యాన్సులు చేసేస్తున్నారు. వెస్ట్రన్, జానపద పాటలకు కూడా చక్కగా స్టెప్పులు వేసేస్తున్నారు. వీరికి డ్యాన్స్ మాస్టర్లు విక్టర్ ఆదిత్య, క్రాంతికుమార్– తిలక్, గోపి, వాసుదేవరావు నేర్పిస్తున్నారు. బి.రాంబాబు, ఎన్.హరినారాయణ, ఎ.అనిల్‌కుమార్, పి.మురహరి, గంథం అంజిబాబులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విజయవంతానికి కృషిచేస్తున్నారు.

విజ్ఞానదాయకం.. దేశభక్తియుతం

విజయవాడలో నాలుగు కేంద్రాల్లో జరుగుతున్న ఈ డ్యాన్స్ సమ్మర్ క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహపూరిత వాతావరణంలో పాల్గొంటున్నారు. సినిమాల్లో వేసే చెత్తడ్యాన్సులు కాదండోయ్ వీరు నేర్చుకునేది. కొన్నిచోట్ల పెళ్లిళ్లు, ఇతర సంబరాలు, ఉత్సవాల్లో మాదిరిగా వెలికి డ్యాన్సులు కాదు వీరు నేర్చుకునేది. పిల్లలకు విజ్ఞానం..సరికొత్త నైపుణ్యత పెంచేలా చక్కటి డ్యాన్సులు నేర్పిస్తున్నారు. రికార్డింగ్ డ్యాన్స్‌ల మాదిరిగా కాకుండా సందేశాత్మక పాటలకు డ్యాన్స్‌లు నేర్పిస్తున్నారు. విజ్ఞానదాయకమైన గీతాలను నిర్వాహకులు ఎంపిక చేయగా వాటినే నేర్పిస్తున్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తుచేసే పాటలను సైతం నేర్పిస్తున్నారు. ప్రతిరోజూ ఒక్కో సెంటరులో ఐదు గీతాలను నేర్పిస్తూ ఆ తర్వాత ప్రాక్టీస్ చేయిస్తున్నారు. జానపదం, వెస్ట్రన్, జాతీయ నాయకుడు, పండుగ, సామాజిక అంశాలపై పాటలను నేర్పిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 9, సాయంత్రం 4 గంటలకు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఈ డ్యాన్స్ శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పిల్లలు సందడిగా ఈ శిబిరాల్లో పాల్గొంటూ క్రమశిక్షణతో మెలుగుతూ నృత్యాలు నేర్చుకుంటున్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వీరికి సహకరిస్తుండగా పిల్లలే బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమాలు విజయవంతానికి కృషిచేస్తున్నారు.

15న 'డ్యాన్స్ హంగామా'

టీవీలో డ్యాన్స్ ఫెర్ఫార్మెన్స్ కోసం ఔత్సాహికులతో 'ఢీ' ప్రోగ్రాం నిర్వహిస్తుంటారు. అలాంటి ప్రోగ్రామ్‌ను తలపించేలా 'డ్యాన్స్ హంగామా' కార్యక్రమాన్ని జాషువా సాంస్కృతిక సంస్థ ఏర్పాటు చేసింది. నాలుగు శిబిరాల్లో శిక్షణ పొందిన వారే కాకుండా మరికొంతమంది ఈ కార్యక్రమానికి హాజరు కాబోతున్నారు. ఈనెల 15వ తేదీతో ఈ డ్యాన్స్ శిబిరాలు ముగియనున్నాయి. పిల్లలే తమకు అవసరమైన మెటీరియల్‌ను సిద్ధం చేసుకుని ఆఖరి రోజున ఎంబివికెలోని చుక్కపల్లి పిచ్చియ్య ఎసి ఆడిటోరియంలో జరిగే వేడుకల్లో తమ ప్రతిభను ప్రదర్శించబోతున్నారు. ఇక్కడికి వచ్చే పిల్లలంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. అందుకే కేవలం రూ.100 ఫీజుతో ఈ డ్యాన్స్ శిక్షణను జాషువా సాంస్కృతిక వేదిక ప్రతినిధులు ఏర్పాటు చేయించారు. ఇవే కాకుండా నృత్యం, చిత్రలేఖనం, పాటలు ఇలా పలు రకాల కార్యక్రమాలతో పిల్లల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీయటానికి కృషి చేస్తోంది. పిల్లల్లో సృజనాత్మకతను హరించివేసే టీవీ, సెల్ సంస్కృతికి వ్యతిరేకంగా అభ్యుదయం..సామాజిక దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఈ క్యాంపులకు విద్యార్థినీ విద్యార్థులు చక్కగా హాజరవుతూ తమ ప్రతిభను మరింతగా పెంపొందించుకుంటున్నారు. జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు, బాధ్యులు ఐజాక్ న్యూటన్ క్యాంపు నిర్వాహకులుగా వ్యవహరించారు.

విజ్ఞానదాయకంగా...

అమరావతి బాలోత్సవ కమిటీలు, జనవిజ్ఞాన వేదికల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిల్లల్లో వైజ్ఞానిక స్ఫూర్తిని పెంపొందించటానికి పలు సమ్మర్ క్యాంపులు కొనసాగుతున్నాయి. విజయవాడ వన్‌టౌన్‌లోని గొల్లపాలెం గట్టు ప్రాంతంలోని శ్రామిక భవన్‌లో అమరావతి బాలోత్సవ కమిటీ, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెస్ కోచింగ్, సైన్స్ ప్రయోగాలు, డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్ అంశాలపై శిక్షణ కొనసాగుతోంది. మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య నగర పాలక సంస్థ పాఠశాలలో అమరావతి బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో 9 నుంచి పదో తరగతిలోకి వచ్చే విద్యార్థులకు గణితంపై అవగాహన కల్పిస్తున్నారు. ఎంబివికెలో ప్రతిరోజూ ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల వరకూ స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు జరుగుతున్నాయి. కృష్ణాజిల్లా ఉయ్యూరులోని నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకిరామయ్యల విజ్ఞాన కేంద్రంలో బాలల సంఘం ఆధ్వర్యంలో మ్యూజిక్, డ్యాన్స్, మ్యాజిక్, వైజ్ఞానిక అంశాలు, పిల్లలకు కథలు, డ్రాయింగ్, కళారూపాలపై శిక్షణ ఇస్తున్నారు. మొవ్వ మండలం చినముత్తేవితోపాటుగా పెనమలూరు మండలం యనమలకుదురులో కూడా వేసవి శిబిరాలు కొనసాగుతున్నాయి. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులు కొనసాగుతున్నాయి.

సమాజంలో మార్పు కోసమే 'సిఎం పెళ్లాం' : రమణారెడ్డి, రామకృష్ణ

'ఎమ్మెల్యే...సిఎం అవుతాడు. ఎలక్షన్లు రాగానే ఎమ్మెల్యేగా కంటెస్ట్ చేసే వ్యక్తే కాకుండా ఆయన సతీమణి ఓట్లు అడగడం తెలిసిందే. కానీ గెలిచాక ఎంతమంది తమ ఇంటికి వచ్చిన ఓటర్లను కలుస్తున్నారు? సినిమా తర్వాత ఈ ప్రశ్నను మేము అడుగుతున్నాం. కనీసం ఈ సినిమా తర్వాతైనా అది ప్రారంభమవుతుందని మేము ఆశిస్తున్నాం. ఎమ్మెల్యేగా కాస్త బిజీగా ఉండి బయట తిరుగు తున్న సమయంలో ఇంటికి పెద్ద సంఖ్యలో సమస్యల పరిష్కారానికి వచ్చిన వ్యక్తులకు ఎమ్మెల్యే పెళ్లాం కాస్త రెండు, మూడు గంటలు కేటాయించి పనిచేస్తే చాలా మార్పొస్తాయని నమ్మం. ఏదో చేయాల్సిన అవసరం లేదు. కానీ కలిస్తే చాలు మార్పొస్తుందని ఈ సినిమాలో చూపించాం' అని చిత్ర నిర్మాత దర్శకులు బొల్లా రామకృష్ణారెడ్డి, గడ్డం రమణారెడ్డి, రామకృష్ణ అన్నారు. ఇంద్రజ, అజయ్ జంటగా నటించిన చిత్రం 'సిఎం పెళ్లాం'. బొల్లా రామకృష్ణారెడ్డి (బీఆర్‌కే) నిర్మించిన ఈ సినిమాను గడ్డం రమణారెడ్డి తెరకెక్కించారు. ఈనెల తొమ్మిదో తేదీన ఈ సినిమా విడుదల కానుంది. హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

శ్రీజ సాదినేనికి సత్కారం

టాలీవుడ్‌కు చెందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, దర్శకురాలు, నిర్మాత శ్రీజ సాదినేనికి హైదరాబాద్‌లో ఘన సత్కారం జరిగింది. ఇటీవల ఆమె చంద్రన్న సేవారత్న పురస్కారం అందుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు సినీరంగ ప్రముఖులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. సినీ, రంగస్థల నటిగా, దర్శకురాలిగా శ్రీజ రాణిస్తూ తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తున్నారని పొలపల మల్లికార్జున మెమోరియల్ ఫైన్ ఆర్ట్స్ అధ్యక్షులు, దర్శకులు పసుపులేటి వెంకటరమణ అన్నారు.

కిశోర్‌తో రవితేజ నెక్ట్ ప్రాజెక్టు

'సెకండ్ హ్యాండ్' మూవీతో దర్శకుడిగా మారిన రచయిత కిశోర్ తిరుమలతో రవితేజ ఓ సినిమా చేయబోతున్నారు. కిశోర్ 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగీ', 'చిత్రలహరి', 'రెడ్', 'ఆడవాళ్లు మీకు జోహార్లు' వంటి సినిమాలని తెరకెక్కించారు. రవితేజతో తెరకెక్కించే సినిమా జూన్ 3న మొదలవు తుందని, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విడుదల అవుతుందని తెలుస్తోంది. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 'మాస్ జాతర' సినిమాకి సంగీతం అందిస్తున్న భీమ్స్ సిసిరోలియోనే ఈ సినిమాకూ సంగీతం అందించబోతున్నారని సమాచారం.

వెబ్‌సిరీస్‌తో రీ ఎంట్రీ

లేడీ కమెడియన్‌గా కోవై సరళ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించారు. రెండు దశాబ్దాల పాటు ప్రేక్షకులను అలరించిన కోవై సరళ కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమయ్యారు. అయితే తాజా సమాచారం ప్రకారం కోవై సరళ ఓ తెలుగు వెబ్ సిరీస్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. యువ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న ఈ వెబ్ సిరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మకు ఇదే మొదటి వెబ్ సిరీస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సిరీస్‌ను తెరకెక్కించారు. అతనితోపాటు ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించారు. త్వరలో ఈ వెబ్ సిరీస్ జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.

అడవిలో 'థామా' షూటింగ్

ఆయుష్మాన్ ఖురానా, రష్మికా మందన్నా జంటగా నటిస్తున్న హిందీ చిత్రం 'థామా'. గత నెలరోజులుగా ఈ సినిమా ఊటీతోపాటుగా సమీపంలోని అడవిలో షూటింగ్ జరుగుతోంది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో దినేష్ విజన్ నిర్మిస్తున్నారు. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా దీపావళికి విడుదల కానుంది. నవాజుద్దీన్ సిద్దిఖీలపై క్లైమాక్స్ సన్నివేశాలను కూడా ఇదే షెడ్యూల్‌లో చిత్రీకరించనున్నారు. ఇప్పటికే షూటింగ్ టాకీ పార్ట్ దాదాపుగా పూర్తయ్యింది. పాటలు మాత్రమే మిగిలివున్నాయి. మడాక్ ఫిల్మ్స్ (నిర్మాత దినేష్ విజన్) హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది.

'కాంతార' నటుడు మృతి



'కాంతార 2' షూటింగ్‌లో విషాదం చోటు చేసుకుంది. కేరళకు చెందిన కపిల్ (32) అనే నటుడు ఉడుపి జిల్లాలోని కొల్లూరు సమీపంలో ప్రవహించే సౌపర్ణిక నదిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. 'కాంతారా 2' సినిమా చిత్రీకరణ ముగిసిన తర్వాత కపిల్ తన స్నేహితులతో కలిసి సౌపర్ణిక నదిలో ఈతకు వెళ్లాడు. అప్పుడు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. వెంటనే అక్కడున్న వారు సహాయక చర్యలు చేపట్టినప్పటికీ, కపిల్‌ను రక్షించలేకపోయారు. ఈ సంఘటనతో కాంతారా 2 చిత్ర బృందం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఈ చిత్రం అక్టోబర్ 2025లో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఉడుపి పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది.

చెన్నైకు ఊరట

- కోల్‌కతాపై రెండు వికెట్ల తేడాతో గెలుపు
- నైట్‌రైడర్స్ ప్లే-ఆఫ్ ఆశలు మరింత సంక్లిష్టం

కోల్‌కతా: ప్లే-ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లు తడబడ్డారు. ఆ రేసునుంచి ఇప్పటికే నిష్క్రమించిన చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో రెండు వికెట్ల తేడాతో అనూహ్యంగా ఓటమిపాలై.. డిఫెండింగ్ ఛాంపియన్ ప్లే-ఆఫ్ ఆశలను మరింత సంక్లిష్టం చేసుకోగా.. ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మూడో విజయాన్ని నమోదు చేసుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేయగా.. అనంతరం చెన్నై 19.4ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసి విజయం సాధించింది. చెన్నై జట్టులో బ్రెవీస్(52) అర్ధసెంచరీకి తోడు దూబే(45), ధోనీ(17నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. కోల్‌కతా బౌలర్లు వైభవ్ అరోరాకు మూడు, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణాకు రెండేసి వికెట్లు దక్కాయి. అంతకుముందు కోల్‌కతా కెప్టెన్ అజింక్య రహానే (48; 33బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న కెకెఆర్ ఇన్నింగ్స్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్(11) త్వరగానే పెవిలియన్ చేరాడు. అనంతరం వచ్చిన సునీల్ నరైన్ (26, 17బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్) దూకుడుగా ఆడినా, నూర్ అహ్మద్ బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రఘువంశీ(1) కూడా నిరాశపరిచాడు. ఒక దశలో 71 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన కేకేఆర్‌ను కెప్టెన్ రహానే ఆదుకున్నాడు. అతనికి ఆండ్రీ రస్సెల్ (38, 21 బంతుల్లో; 4 ఫోర్లు, 3 సిక్సర్లు), మనీష్ పాండే (36 నాటౌట్, 28 బంతుల్లో; ఫోర్, సిక్సర్) తోడవడంతో జట్టు స్కోరు 150 పరుగులు దాటింది. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో నూర్ అహ్మద్ అద్భుతంగా బౌలింగ్ చేసి నాలుగు కీలక వికెట్లు పడగొట్టాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నూర్ అహ్మద్‌కు దక్కింది.

ఐపిఎల్‌లో నేడు

పంజాబ్ కింగ్స్ x ఢిల్లీ క్యాపిటల్స్
వేదిక: ధర్మశాల; రాత్రి 7.30గం॥లకు

టెస్టులకు టాటా

వన్డేల్లో కొనసాగుతా.. : రోహిత్ శర్మ

ముంబయి: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కీలక నిర్ణయం తీసుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు బుధవారం ట్విటర్(ఎక్స్)లో తెలిపాడు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి రానుందని, ఇన్నేళ్లు దేశానికి ప్రాతినిధ్యం వహించినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నాడు. తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ట్విటర్‌లో వెల్లడించాడు. ఇక వన్డేల్లో మాత్రమే కొనసాగుతానని తెలిపాడు. 38ఏళ్ల రోహిత్ 2013లో టెస్టుల్లో మిడిలార్డర్ బ్యాటర్‌గా అరంగేట్రం చేసి వెస్టిండీస్‌పై తొలి మ్యాచ్‌లోనే సెంచరీ కొట్టాడు. 67 టెస్టుల్లో 40.57 సగటుతో 4,301 పరుగులు చేశాడు. ఇందులో 12సెంచరీలు, 18అర్ధ సెంచరీలున్నాయి. రోహిత్ ఇప్పటికే అంతర్జాతీయ టి20లకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా రెండుసార్లు ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో ఫైనల్‌కు చేరింది. జూన్‌లో టీమిండియా ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. టెస్టుల్లో భారతజట్టుకు కెప్టెన్సీ రేసులో జస్‌ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ ఉన్నట్లు సమాచారం.

ఫైనల్‌కు హర్మన్‌ప్రీత్ సేన

- దక్షిణాఫ్రికాపై 23పరుగుల తేడాతో గెలుపు

కొలంబో: ముక్కోణపు సిరీస్ ఫైనల్లోకి భారత మహిళలజట్టు దూసుకెళ్లింది. ప్రేమదాస స్టేడియంలో దక్షిణాఫ్రికా మహిళలతో బుధవారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన 23 పరుగుల తేడాతో గెలిచింది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోర్ చేసింది. జెమీమా రోడ్రిగెజ్ (123) శతకానికి తోడు స్మృతి మంధాన(51), దీప్తి శర్మ (93) అర్ధసెంచరీలతో రాణించారు. దీప్తి సెంచరీకి 7 పరుగుల దూరంలో సెంచరీని కోల్పోయింది. భారీ లక్ష్య ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా మహిళలు చివరి వరకు వీరోచితంగా పోరాడారు. అన్నెరీ డెర్క్‌సన్ (81), కెప్టెన్ క్లో ట్రయాన్(67) సౌతాఫ్రికాను గెలుపు తీరాలకు చేర్చినా.. నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 7 వికెట్ల నష్టానికి 314 పరుగులు చేయగలిగింది. భారత బౌలర్లలో అమన్‌జోత్ కౌర్‌కు మూడు, దీప్తి శర్మకు రెండు, శ్రీ చరణి, ప్రతిక రావల్ తలో వికెట్ తీశారు. ఫైనల్ రేసులో నిలవాలంటే దక్షిణాఫ్రికా ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాల్సి ఉంది. ఈ ఓటమితో దక్షిణాఫ్రికా మహిళలు టోర్నీ నుంచి నిష్క్రమించింది. భారత్, శ్రీలంక ఫైనల్‌కు చేరుకున్నాయి. మే 11న కొలంబో వేదికగా ఫైనల్ జరుగుతుంది. మే 9న జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు శ్రీలంకతో నామమాత్రపు మ్యాచ్ ఆడనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోడ్రిగ్స్‌కు దక్కింది.

స్కోర్‌బోర్డు...

భారత మహిళల ఇన్నింగ్స్: ప్రతికా రావల్ (సి)డెర్క్‌సన్ (బి)క్లార్క్ 1, మంధాన (సి)డి-క్లార్క్ (బి)ట్రెయాన్ 51, హర్లిన్ డియెల్ (బి)క్లాస్ 4, హర్మన్‌ప్రీత్ కౌర్ (సి)షాంగసే (బి)డెర్క్‌సన్ 28, రోడ్రిగ్స్ (సి)లూస్ (బి)క్లాస్ 123, దీప్తి శర్మ (సి)ట్రయాన్ (బి)క్లార్క్ 93, రీచా ఘోష్ (సి)బ్రిట్స్ (బి)మాబా 20, అమన్‌జ్యోత్ కౌర్ (సి)స్మిట్ (బి)మాబా 5, శ్రీచరాణి (రనౌట్) ట్రయాన్ / డి-క్లార్క్ 6, స్నేహ్ రాణా (నాటౌట్) 1, అదనం 5. (50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 337పరుగులు. **వికెట్ల పతనం:** 1/9, 2/18, 3/50, 4/138, 5/260, 6/296, 7/314, 8/336, 9/337 బౌలింగ్: క్లాస్ 8-0-51-2, క్లార్క్ 9-0-54-2, డెర్కెసన్ 6-0-36-1, మాబా 8-0-71-2, షాంగసె 6-0-43-0, ట్రెయాన్ 8-0-46-1, లూస్ 3-0-15-0, మానే స్మిట్ 2-0-20-0

దక్షిణాఫ్రికా మహిళల ఇన్నింగ్స్: లారా గూడైల్ (సి)రీచా (బి)అమన్‌జ్యోత్ 4, బ్రిట్స్ (సి)రోడ్రిగ్స్ (బి)అమన్‌జ్యోత్ 26, స్మిట్ (బి)దీప్తి శర్మ 39, డెర్కెసన్ (బి)అమన్‌జ్యోత్ కౌర్ 81, షాంగసే (సి)హర్లిన్ డియోల్ 9బి)ప్రతిక రావల్ 36, సినాలో జోఫ్టా (ఎల్‌బి)శ్రీచరాణి 21, ట్రయాన్ (బి)దీప్తి శర్మ 67, డి-క్లార్క్ (నాటౌట్) 22, లూస్ (నాటౌట్) 2, అదనం 16. (50ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 314పరుగులు. **వికెట్ల పతనం:** 1/7, 2/70, 3/89, 4/159, 5/188, 6/260, 7/311 **బౌలింగ్:** స్నేహ్ రాణా 7-1-53-0, అమన్‌జ్యోత్ కౌర్ 9-0-59-3, శ్రీచరాణి 10-0-58-1, సుఛి ఉపాధ్యాయ్ 9-0-59-0, దీప్తి శర్మ 10-0-57-2, ప్రతిక రావల్ 3-0-15-1, స్మృతి మంధాన 2-0-12-0.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68